షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
1 YEAR HAPPY WORK ANNIVERSARY...

సంపుటి : 2 సంచిక : 47 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 13 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 13 january 2025 PAGES : 8 PRICE : 5/-


# తగ్గేదిలే!



- హైటెక్ సెటప్‌తో స్టేడియం తలపించేలా బరులు
- కోట్లలో కోళ్ల పందేలు
- సంక్రాంతి సందడి జోరందకుంది
- తగ్గేదేలా అనే రేంజ్‌లో హైటెక్ బరులను సిద్ధం
- ఎవరు ఔనన్నా కాదన్నా కొక్కొరోకో పందాలాట ఆగేదేలేదంటున్నారు.
- సంప్రదాయం కోసమే పందాంటున్నారు పందెంరాయుళ్లు
- ఆంధ్రాలో జరుగుతున్న కోడి పందాలకు తెలంగాణ నుంచి బరిలోకి దిగుతున్న వైనం

ఏలూరు / హైదరాబాద్

సంక్రాంతి సందడి జోరందకుంది. తగ్గేదేలా అనే రేంజ్ లో హైటెక్ బరులను సిద్ధం చేస్తున్నారు. కోర్టు ఆదేవాలతో బరులపై కొరడా ఝులిపిస్తున్నారు పోలీసులు. ఎవరు ఔనన్నా కాదన్నా కొక్కొరోకో పందాలాట ఆగేదేలేదం టున్నారు. ఏకంగా స్టేడియాన్ని తలపించేలా హంగు ఆర్భాలు చేస్తున్నారు. వానొచ్చినా సరే ఆట కొనసాగేలా రూఫ్ టాప్ బరి చుట్టూరా స్క్రీన్లు లైవ్ - మిగతా3లో



## పాలనకు ఎలక్షన్ కోడ్ ఆటంకం అనడం తప్పు

- దానివల్లే స్వేచ్ఛాయుత ఎన్నికలు!
- ఎన్నికల కోడ్‌ను తప్పుపట్టడం సరికాదన్న ఎన్నికల సంఘం
- దానివల్లే స్వేచ్ఛాయుత ఎన్నికలు జరుగుతాయని వెల్లడి
- 2023 మార్చిలోనే లా కమిషన్‌కు తెలిపిన ఈసీ

## 2047 నాటికి ప్రపంచంలోనే నంబర్ వన్‌గా
# తెలుగు ప్రజలు

- సంక్రాంతి.. అందరి కుటుంబాల్లో వెలుగు నింపాలి
- ఆర్థిక అసమానతలు ఉండకూడదు
- అందుకే పీ4 విధానం అమలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్
- పర్యావరణహిత ప్రాజెక్టులను రాష్ట్రంలో ప్రోత్సహిస్తాం
- సూర్యఘర్ కుసుమ్ ద్వారా ప్రతి ఇంటికీ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రోత్సాహకాలు ఇస్తున్నాం



అమరావతి/తిరుపతి

ఆర్థిక అసమానతలు తగ్గించి సమాజంలో ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెంచేందుకు పీ4 విధానం తోడ్పడుతుందనీ సీఎం చంద్రబాబు అన్నారు. మనం బాగుండాలి...మనతో పాటు మన చుట్టూ ఉన్న అందరూ బాగుండాలి... అప్పుడే నిజమైన పండుగ అంటూ చంద్రబాబు వ్యాఖ్య. జన్మభూమి స్ఫూర్తితో పీ4 విధానం లో భాగస్వాములు అవ్వాలని రాష్ట్ర ప్రజలకు, దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడిన వారికి ముఖ్యమంత్రి పిలుపు. పీ4 అమలుకు సంక్రాంతి పండుగ వేదికగా తొలి అడుగు పడాలని ఆకాంక్షిస్తూ పీ4 విధానంపై ప్రకటన. ప్రజలనుంచి సూచనలు, సలహాలు, అనుభవాలు స్వీకరిస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి, తెలుగు రాష్ట్రాల ప్రజలకు, దేశవిదేశాల నుంచి జన్మభూమికి వచ్చి బంధుమిత్రుల తో సంక్రాంతి పండుగ జరుపుకుంటున్న - మిగతా3లో



## ట్రంప్ ప్రమాణస్వీకారానికి ఎస్.జైశంకర్

- డొనాల్డ్ ఎస్.ట్రంప్ ప్రమాణస్వీకారానికి విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ భారత్ తరపున హాజరవుతున్నారు
- అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ ఎన్నిక కావడం ఇది రెండోసారి
- ఆ దేశ 45వ అధ్యక్షుడిగా 2017 జనవరి నుంచి 2021 జనవరి వరకూ ఆయన తొలిసారి పగ్గాలు చేపట్టారు.

# వైసీపీ కంటే మేమే బెస్ట్

- డిప్యూటీ సీఎం పవన్ సంచలన ట్వీట్..
- ఇప్పటికే రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం, పారిశ్రామిక వాడలు సహా అనేక ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది
- ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో లక్షల కోట్ల రూపాయలు ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులుగా వస్తున్నాయి
- ఇక పోలవరం ప్రాజెక్టు పనులు సైతం ఊపందుకున్నాయి.



అమరావతి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అభివృద్ధి పరుగులు పెడుతోంది. ఇప్పటికే రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం, పారిశ్రామిక వాడలు సహా అనేక ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో లక్షల కోట్ల రూపాయలు ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులుగా వస్తున్నాయి. ఇటీవల విశాఖపట్నం వేదికగా రూ. 2.08 లక్షల కోట్ల పనులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మరోవైపు అమరావతి నిర్మాణానికి సంబంధించిన వివిధ పనులకు సైతం చంద్రబాబు సర్కార్ టెండర్లు ఆహ్వానించింది. ఇక పోలవరం ప్రాజెక్టు పనులు సైతం ఊపందుకున్నాయి. కాగా, గత ఐదేళ్లపాటు వైసీపీ హయాంలో ఏపీ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండిపోయింది. - మిగతా3లో

## వేరే వారికి పుట్టిన బిడ్డ.. తన బిడ్డగా చెప్పుకొంటుంది

- 2018లో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్రీన్ కో ఎనర్జీ ప్రాజెక్టు వచ్చింది
- అయితే ఈ ప్రాజెక్ట్ తమ పాలనలో వచ్చిందంటూ వైసీపీ అసత్య ప్రచారం చేస్తోంది
- వైసీపీ తీరు ఎలాం ఉందంటే.. వేరే వారికి పుట్టిన బిడ్డను కూడా తన బిడ్డ అని చెప్పుకొనే చందంగా ఉంది



పాలకొల్లు

గత జగన్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధిని రద్దు చేసిందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. తద్వారా పేద, మధ్య తరగతి వర్గాలను వైద్యం నుంచి దూరం చేసిందంటూ ఆ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధిని - మిగతా3లో



## ఛత్తీస్‌గఢ్‌లోని భారీ ఎన్‌కౌంటర్

- ముగ్గురు నక్సల్స్ హతం
- ఈ ఏడాది ఇంతవరకూ 12 మంది నక్సల్స్ హతం
- ఆటోమేటిక్ ఆయుధాలు, పేలుడు పదార్థాలను కూడా ఘటనా స్థలి నుంచి స్వాధీనం

# తగ్గేదిలే!



-మొదటిపేజీ తరువాయి

టెలికాస్ట్.. లైటింగ్ స్టేజ్..అదిరేటి సౌండ్ సిస్టమ్.. ఇలా ఒకటా రెండా ఈసారి సంక్రాంతి సంబరాలకు కళ్లు చెదిరే ఎఫెక్ట్ ఇస్తున్నారు. కోట్లలో సిరులు కురిపించే పందాల కోసం లక్షలకు లక్షలు ఖర్చు చేసి బరులు సిద్ధంచేసేశారు. కోడి పందాలు లేకపోతే అది సంక్రాంతి కాదంటున్నారు నిర్వాహకులు. సంప్రదాయం కోసమే పందాలంటున్నారు పందెంరాయుళ్లు . ఇదంతా ఒకవైపు. మరోవైపు బరి తెగిస్తే బెండు తీస్తామని పోలీసులు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పందెం బరులపై నిఘా పెంచారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో బరులపై పోలీసలు మెరుపు దాడులు చేస్తున్నారు. కోడి పందాలను అడ్డుకోవాలని ఓ మహిళ కోర్టును ఆశ్రయించారు. గతంలో జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేయాలని కోర్టు ఆదేశించింది. ఆ ప్రకారం బరులను ధ్వంసం చేస్తున్నారు పోలీసులు.

పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పల్లెపల్లెన ప్రచారం చేస్తున్నారు పోలీసులు. అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా బరులను గుర్తించి ధ్వంసం చేస్తున్నారు. పందాలు లేకపోతే అది పండగే కాదని నిర్వాహకులు బరి గీస్తున్నారు. ఎట్ట పరిస్థితుల్లో పందాలు జరగనివ్వమంటున్నారు పోలీసులు. ఓ వైపు పోలీసులు హెచ్చరిస్తోన్న సరే పందెం రాయుళ్లు మాత్రం తగ్గేదిలే అంటూ బరుల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

సంక్రాంతి వచ్చిదంటే చాలు.. ఆంధ్రాలో కోడి పందాల హడావుడి మొదలైపోతుంది. ముఖ్యంగా.. కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాల్లో ఈ హంగామా పీక్స్‌లో ఉంటుంది. బరిలోని పందెం కోళ్లది గెలుపు కోసం పోరాటమైతే.. పందెం రాయుళ్లది పరువు కోసం ఆరాటం. వేలాది మంది కవ్వింపులు, కేరింతల మధ్య భీకర యుద్ధమే జరుగుతుంది. ఇదంతా.. పరువు ప్రతిష్టలకు, పౌరుష రోషాలకు సంబంధించిన రణం. అంత హీట్ ఉంటుంది కాబట్టే.. ఈ పందెం పుంజుల పందాల ముందు.. గుర్రపు పందాలు కూడా బలాదూర్ అంటారు.అయితే.. కోడి పందాలంటే.. బరిలో రెండు పుంజులు పోట్లాడటం కాదు. వేల కోట్లు చేతులు మారడం కూడా! ఎస్.. కొబ్బరి తోటల్లో జరిగే ఈ కోళ్ల యుద్ధాన్ని చూసి.. జబ్బలు, తొడలు చరుచుకునే పందెంరాయుళ్లు ఎందరో ఉన్నారు. గల్లా పెట్టెల్లోని.. నోట్ల కట్టలు.. కట్టలు తెంచుకొని బరుల్లోకి వచ్చేస్తాయి. కత్తి కట్టిన కోడి.. అవతలి పుంజును పడగొట్టిన ప్రతిసారీ.. పందెంరాయుళ్ల చేతులు మీసాల్ని మెలేస్తాయి. ప్రతి పందెం రౌండ్‌కి.. నోట్లు వర్షంలా కురుస్తాయి.సంక్రాంతి కోడి పందాలంటే.. పుంజుల పౌరుషాలే కాదు.. చేతులు మారే కోట్ల కట్టలు కూడా! ఓ పందెం దెబ్బకు ఒకరు గరీబుగా మారిపోతే.. మరో పందెంలో.. గరీబే గద్దెనెక్కుతాడు. బరిలో దిగాక కోడి తేడా కొడితే.. జీవితాలే తారుమారైపోతాయి. దెబ్బకు అదృష్ట రేఖ.. దురదృష్టరేఖగా మారిపోతుంది. ఇవన్నీ తెలిసే.. పందెంరాయుళ్లు తొడగట్టి మరీ కొబ్బరితోటల్లోకి వెళ్తారు. తమ పుంజుని బరిలోకి దించుతారు. కొందరైతే.. ఆస్తుల్ని అమ్ముకొని మరీ పందాలు కాస్తారు. మెడలో పులి గోరు చైన్లు, వేళ్ల నిండా ఉంగరాలు, చేతులకు బ్రాస్‌లెట్లతో వచ్చినోళ్లు కూడా.. చివరికి ఒట్టి చేతులతో వెనుదిరుగుతారు. అయినాసరే.. సంక్రాంతి కోడి పందాలకు ఉండే క్రేజే వేరు. ఆంధ్రాలో అదో సంప్రదాయం. అంతకుమించిన సంబరం. అందుకే.. సంక్రాంతి సమయానికి.. అంతా ఊళ్లలో వాలిపోతారు. పందెం బరుల్లో దిగిపోతారు. ఆంధ్రాలో సంక్రాంతి కోడి పందాల్లో పాల్గొనడం.. అంత చిన్న విషయం ఏమీ కాదు. జేబులో వందో వెయ్యో పెట్టుకొని వెళితే.. అక్కడ పందెం కోడి కాదు కదా.. పందాలు చూస్తూ తినేందుకు చికెన్ పకోడీ కూడా రాదు. పందెంలో పుంజుని దించాలంటే.. ఏకంగా డబ్బు సంచులే తీసుకెళ్లాలి. బరుల్ని ఏర్పాటు చేసే చోటుని బట్టి.. పందెం బీటు మారుతుంటుంది. ఒక్కో కోడి పందెం 5 వేల నుంచి మొదలై.. 5 లక్షలు, 10 లక్షల దాకా ఉంటుంది. కేవలం.. ఆంధ్రా వాళ్లే కాదు.. హైదరాబాద్, చెన్నై నుంచి కూడా పందెం రాయుళ్లు డబ్బు సంచులతో వచ్చి మరీ బరుల్లో తొడగొడతారు. వాళ్లకు తగ్గట్లుగా.. అదృష్టం కలిసొచ్చి.. వాళ్ల పుంజు కూడా బరిలో తొడగొడితే.. మరో 2, 3 డబ్బు సంచులతో ఊరెళ్తారు. లేకపోతే.. తెచ్చింది కూడా పోగొట్టుకొని.. వట్టి చేతులతో వెనుదిరుగుతారు.కొన్నాళ్ల క్రితం వరకు.. ఏపీలో కోడి పందాలంటే.. వేలు, లక్షల్లోనే జరిగేవి. కానీ.. ఇప్పుడు లక్షల్లో పందెం కాయడం కామనైపోయింది. కొన్ని చోట్ల.. అరుదైన పుంజులపై కోటి రూపాయల పందెం కూడా నడుస్తోంది. ఈ స్థాయిలో పందాలు నిర్వహిస్తున్నారు కాబట్టే.. వేల కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయ్. ఇదంతా.. జస్ట్ వారం గ్యాప్‌లోనే. సాధారణంగానే.. గోదావరి జిల్లాలతో పాటు కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కోడి పందాలపై దాదాపు 3 వేల కోట్లకు పైనే చేతులు మారతాయనే లెక్కలున్నాయ్. ఈసారి.. ఆ బెట్టింగ్‌లు 6 వేల కోట్ల దాకా వెళ్లొచ్చనే అంచనాలున్నాయి.కొన్ని క్షణాల్లోనే తేలిపోయే కోడి పందాల కోసం.. కోట్లు తగలేయడమేంటి? వేల కోట్ల పందాలు కాయడమేంటనే వాదనలు వినిపిస్తుండొచ్చు. కానీ.. అక్కడ సీన్ మరోలా ఉంటుంది. కోడి పందాల్లో పాల్గొనడం దగ్గర్నుంచి.. పందెంలో పుంజుని గెలిపించుకోవడం దాకా.. ప్రతి సీన్ ప్రతిష్ఠాత్మకమే. అందుకే.. లక్షలు, కోట్లలోకి వెళ్లిపోతాయ్ పందాలు. చివరికి.. విదేశాల్లో సెటిలైనోళ్లు కూడా సంక్రాంతికి సొంతూళ్లకు వచ్చి పందాలు కాస్తుంటారంటే.. పరిస్థితులు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. కేవలం కొన్ని నిమిషాల్లోనే.. లక్షలు ఆవిరైపోతున్నా అస్సలు తగ్గరు. బ్యాంక్ బ్యాలెన్స్ ఖాళీ అయ్యే దాకా.. బరి నుంచి కదలరు.ఇప్పటికే.. ఏపీలో కోళ్ల పందాల కోసం భారీ స్థాయిలో బరులు సిద్ధమైపోయాయి. పందెం కోళ్లు కూడా సంక్రాంతి సమరానికి సై అంటే సై అంటున్నాయి. వేల కోట్ల రూపాయలు.. చేతులు మారేందుకు రెడీగా ఉన్నాయి. ఈసారి ఒక్కో జిల్లాలో కనీసం 600 కోట్లకు పైనే పందాలు జరుగుతాయనే అంచనాలున్నాయి. ఇంతకుముందుతో పోలిస్తే.. ఈసారి కోడి పందాలు జోరుగా సాగే అవకాశం ఉందంటున్నారు.సంక్రాంతికి వారం ముందు నుంచే.. కోడి పందాల హడావుడి మొదలైపోతుంది. భోగి, సంక్రాంతి, కనుమ రోజుల్లో కోడి పందాల హీట్ పీక్‌కు చేరుతుంది. వందల కోట్ల రూపాయలు చేతులు మారేది కూడా ఈ 3 రోజుల్లోనే. పండగ రోజుల్లో.. ఒక్కో బరి దగ్గర ఏర్పాట్లకే దాదాపుగా 30 లక్షల దాకా ఖర్చవుతుంది. అంటే.. అక్కడ ఏ స్థాయిలో పందాలు నిర్వహిస్తారో లెక్కేసుకోవచ్చు. ఈ ఖర్చుని కూడా పందెం రాయుళ్ల నుంచే వసూలు చేస్తారు నిర్వాహకులు. ఒక్కో పందెం నుంచి పది పర్సెంట్ కమిషన్ తీసుకుంటారు.అంటే.. 10 లక్షల పందెం కాస్తే.. లక్ష రూపాయలు బరి నిర్వాహకులకు ఇచ్చేయాల్సిందే. కేవలం.. కోడి పందాలు మాత్రమే కాదు.. ఈ బరుల చుట్టూ గుండాట, పేకాట, మట్కా లాంటి జూదాలు కూడా నడుస్తుంటాయి. అక్కడే.. పందెం రాయుళ్లకు కావాల్సిన ఫుడ్, ఆల్కహాల్‌తో పాటు కావాల్సినవన్నీ దొరికేస్తాయి. ఇవన్నీ నిర్వహించుకునేందుకు.. మొత్తంగా 20 లక్షల నుంచి కోటి దాకా వసూలు చేస్తారనే టాక్ ఉంది. ఇక్కడ.. బరి నిర్వాహకుల్ని కాదని.. ఎవరూ ఏమీ చేయలేరు. అందుకే.. వేరే ఆప్షన్ లేకుండా వారు అడిగినంత ఇచ్చేస్తారు.పందెంరాయుళ్లలో వీఐపీలు, సెలబ్రిటీలు కూడా ఉంటారు. కోడి పందాలు జోరుగా నడిచే జిల్లాల్లో వాళ్లు మకాం వేస్తారు. వీరి కోసం.. ప్రత్యేకంగా పెద్ద బరులు నిర్వహిస్తారు. అక్కడ ఫుడ్, అకామిడేషన్ అంతా వేరే లెవెల్లో ఉంటుంది. అందులోకి.. ఎవరిని పడితే వాళ్లకు ఎంట్రీ ఉండదు. కేవలం వీఐపీలు, వీవీఐపీలకు మాత్రమే అక్కడకు వెళ్లేందుకు.. కోడి పందాలు వేసేందుకు అవకాశం ఉంటుంది. ఈ కోళ్ల పందాల క్రేజ్.. తెలంగాణకు కూడా పాకింది. ఇక్కడి నుంచి అక్కడికి వెళ్లి.. బరుల్లోకి దిగుతున్నారు. కొందరు.. హైదరాబాద్ చుట్టుపక్కల పందెం కోళ్లని పెంచి.. వాటిని కోనసీమకు తీసుకెళ్లి.. పందాలు వేస్తున్నారు. అక్కడ స్థానికంగా ఉండే వారి పేర్ల మీద.. తమ పుంజుల్ని దించుతున్నారు కొందరు బడా బాబులు.బరిలోకి దిగగానే పందెం రాయుళ్లంతా ఓ ట్రాన్స్‌లోకి వెళ్లిపోతారు. ఆ సమయంలో.. ఆస్తులు పోతున్నా లెక్కలు చేయరు. ఈ పందాలు కూడా వేల నుంచి మొదలై.. లక్షల దాకా వెళ్లిపోతుంది. పందెంలో ఓడితే పోయేది కోడి మాత్రమే కాదు.. పరువు కూడా! అందుకోసమే.. పుంజుని బరిలో దించాక పందెంరాయుళ్లు వెనకా ముందు ఏమీ చూసుకోరు. డబ్బులు తీస్తూనే ఉంటారు. అవసరమైతే ఆస్తి పత్రాలు కూడా పందెంలో పెట్టేస్తారు. అందుకోసమే.. ఇన్ని వేల కోట్లు చేతులు మారతాయి. ఇదంతా.. భారీ మొత్తాల్లో ఉండే వ్యవహారం కావడంతో.. ఆన్ లైన్ పేమెంట్లు కూడా అదే స్థాయిలో జరుగుతాయి. పండగ అయిపోయిన తర్వాత కానీ తెలియదు.. ఎంత వచ్చింది? ఎంత పోయింది? అనేది! సంక్రాంతి అయిపోయిన 3 రోజుల తర్వాత దిగుతుంది కోళ్ల పందాల మత్తు.ఇప్పుడంటే.. డబ్బులు పెట్టి కోళ్లపై పందాలు కాస్తున్నారు గానీ.. వందల ఏళ్ల క్రితం ఇదంతా కేవలం వినోదానికి మాత్రమే అన్నట్లుగా ఉండేది. అయితే.. చరిత్రలో కోళ్ల పందాలనే యుద్ధాలుగా భావించేవారు. పల్నాడు, బొబ్బిలి, విజయనగర రాజుల మధ్య కూడా కోడి పందాలు ప్రతిష్టాత్మకంగా సాగాయి. అప్పట్లో.. పందెం కోడి ఓడితే.. పరువు పోయినట్లు ఫీలయ్యేవాళ్లు. బరిలో పుంజు మెడ తెగి పడితే.. తమ తల కొట్టేసినట్లు భావించేవాళ్లు. అలా.. ఈ కోడి పందాలు.. ఏపీలో సంప్రదాయంగా మారిపోయాయి. అయితే.. వాళ్లు వినోదం కోసం, మనుషులతో చేసే యుద్ధాలను నివారించేందుకు మొదలుపెట్టిన ట్రెండ్.. ఇప్పుడు జూదంగా మారిపోయింది.నిజానికి.. ఏపీలో కోడి పందాల వెనుక పెద్ద ఆర్థిక వ్యవస్థే నడుస్తుంది. కోళ్ల పెంపకం నుంచి మొదలుకొని వాటికి ట్రైనింగ్, ఫుడ్, బరుల ఏర్పాటు.. ఇలా ఈ పందాల చుట్టూ జరిగే వ్యాపారం అంతా కలిపి.. వేల కోట్లు దాటుతోంది. కేవలం.. ఆంధ్రా ప్రజలే కాదు.. ఎక్కడెక్కడి నుంచో వచ్చే వాళ్లతో పందెం బరులన్నీ సందడి సందడిగా మారతాయి. హోటల్ రూమ్స్ కూడా కొన్ని నెలల ముందు నుంచే బుక్ అయిపోతాయి. కోడి పందాల బరుల చుట్టూ.. జాతర వాతావరణం ఉంటుంది. ఈ ప్రదేశాల్లో ఫుడ్ బిజినెస్‌కు కూడా ఫుల్ డిమాండ్ ఉంటుంది. ఇలా.. ఆంధ్రాలో ఒక్క సంక్రాంతి సీజన్‌లోనే.. కోళ్ల పందాల రూపంలో వేల కోట్ల రూపాయలు చేతులు మారిపోతాయి.

## ఐదేళ్లలో మేము ఇచ్చే ఉద్యోగాలు ఇవే.. సీఎం చంద్రబాబు కీలక ప్రకటన

**అమరావతి:** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువతకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ పునర్నిర్మాణం, పేదరిక నిర్మూలనలో యువశక్తి భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఐదేళ్లలో యువతకు 20లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు శ్రమిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేసే లక్ష్యంతో కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. దేశంలో తొలిసారిగా స్కిల్ సెన్సెస్ చేపడుతున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రాష్ట్ర యువతకు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. యువతే దేశ భవిష్యత్తు అన్న స్వామి వివేకానంద మాటలు నేడు ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో సాకారం అవుతున్నాయని చెప్పారు. ఆత్మవిశ్వాసం, కర్తవ్య నిబద్ధత, పరోపకారం అనే పదాలకు నిలువెత్తు రూపం స్వామి వివేకానంద అని ప్రశంసించారు. కోట్లాది మంది యువతరానికి ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

యువతకు స్ఫూర్తి ప్రధాత, మార్గదర్శి, భారత దేశ ఔనత్యాన్ని ప్రపంచ దశదిశలా చాటిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. రాష్ట్ర యువతరానికి జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.స్వామి వివేకానంద యువతను ఉద్బోదిస్తూ, సనాతన ధర్మ విలువలను తెలియజేశారని చెప్పారు. “స్వామి వివేకానంద చెప్పినట్లుగా ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం ఉన్న యువత ఈ దేశానికి, రాష్ట్రానికి అవసరం” అని చెప్పారు. ఆంధ్రదేశ్‌ను యువతరానికి ఆశాజ్యోతిగా తీర్చిదిద్దుతామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.

## వేరే వారికి పుట్టిన బిడ్డ.. తన బిడ్డగా చెప్పుకొంటుంది

-మొదటిపేజీ తరువాయి

పునరుద్ధరించి.. పేదల వైద్య ఖర్చుల కోసం లక్షలాది రూపాయలు సహాయం అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం మంత్రి నిమ్మల రామానాయుడు.. పాలకొల్లులో 70 మందికి వైద్య సహాయక ఖర్చుల కోసం.. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 60 లక్షల విలువైన చెక్కులను స్వయంగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2018లో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్రీన్ కో ఎనర్జీ ప్రాజెక్టు వచ్చిందని గుర్తు చేశారు. అయితే ఈ ప్రాజెక్ట్ తమ పాలనలో వచ్చిందంటూ వైసీపీ అసత్య ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ తీరు ఎలాం ఉందంటే.. వేరే వారికి పుట్టిన బిడ్డను కూడా తన బిడ్డ అని చెప్పుకొనే చందంగా ఉందని మంత్రి నిమ్మల రామానాయుడు జగన్ పార్టీపై నిప్పులు చెరిగారు. అలాగే పేదల వైద్యానికి గత జగన్ ప్రభుత్వం ఎగ్గొట్టిన రూ. 500 కోట్లు చంద్రబాబు విడుదల చేశారన్నారు. సంక్రాంతి కానుకగా వివిధ వర్గాలకు గత ప్రభుత్వం ఎగ్గొట్టిన రూ. 6700 కోట్లను సైతం తమ ప్రభుత్వం విడుదల చేసిందని ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు సోదాహరణగా వివరించారు. మరోవైపు.. ఒక రోజు పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ.. ఇటీవల విశాఖపట్నం విచ్చేశారు. విశాఖ రైల్వే జోన్‌కు శంకుస్థాపన చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన కాకుండా.. ప్రాజెక్ట్‌లను సైతం ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. అందులోభాగంగా గ్రీన్ కో ఎనర్జీ ప్రాజెక్ట్‌ను సైతం ఆయన ప్రారంభించారు. ఈ ప్రాజెక్ట్ వల్ల రాష్ట్రాన్ని మరిన్ని ప్రాజెక్టులు భవిష్యత్తులో వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. అలాంటి వేళ.. ఈ ప్రాజెక్ట్ గత జగన్ ప్రభుత్వమే తీసుకు వచ్చిందంటూ వైసీపీ ప్రచారానికి తెర తీసింది. ఈ నేపథ్యంలో గ్రీన్ కో ఎనర్జీ ప్రాజెక్ట్ 2014లో అధికారంలోకి వచ్చిన నాటి టీడీపీ ప్రభుత్వం తీసుకు వచ్చిందంటూ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ఆ క్రమంలో వైసీపీ చేసుకొంటున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించడమే కాకుండా.. దానిని తిప్పి కొట్టారు.

## వైసీపీ కంటే మేమే బెస్ట్..

-మొదటిపేజీ తరువాయి

అయితే చంద్రబాబు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన ఆరు నెలల కాలంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అనేక మైలు రాళ్లను చేరుకుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కేవలం ఆరు నెలల్లోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలతో వైసీపీ ఐదేళ్ల పాలనకు మించి అభివృద్ధి చేసి చూపించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా వైసీపీ ఐదేళ్ల పాలనతో పోలుస్తూ తాము చేసిన పనుల వివరాలను తెలుపుతూ పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. ఎన్డీయే ప్రభుత్వంలో గౌరవనీయులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కొన్ని మైలురాళ్లు సాధించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. ఏపీ పంచాయతీ రాజ్ శాఖ కింద వైసీపీ ఐదేళ్ల పాలనలో 1800 కి.మీ. మేర సీసీ రోడ్లు నిర్మిస్తే ఎన్డీయే అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే 3,750 కి.మీ. సీసీ రోడ్లు వేసినట్లు పవన్ కల్యాణ్ చెప్పారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మినీ గోకులాలు కేవలం 268 ఏర్పాటు చేస్తే, తాజాగా ఆరు నెలల్లోనే 22,500 నిర్మించినట్లు వెల్లడించారు. పీవీటీజీ ఆవాసాల కోసం వైసీపీ రూ.91 కోట్లు ఖర్చు చేస్తే, తాము కేవలం ఆరు నెలల్లోనే రూ.750 కోట్లు ఖర్చు చేసినట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు.

# 2047 నాటికి ప్రపంచంలోనే నంబర్ వన్‌గా తెలుగు ప్రజలు

-మొదటిపేజీ తరువాయి

వారందరికీ శుభాకాంక్షలు. ఉన్నతమైన మన సంస్కృతీ సాంప్రదాయాలు వర్ధిల్లాలి. ప్రతి ఇంట్లో పండుగ శోభ వికసించాలి. మనం బాగుండాలి...మనతో పాటు మన చుట్టూ ఉన్న అందరూ బాగుండాలి. అప్పుడే నిజమైన పండుగ. ఆర్థిక అసమానతలు తగ్గించి సమాజంలో ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెరిగినప్పుడే అందరి ఇళ్లలో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని నేను మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను. సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలనతో ప్రజల జీవితాల్లో వెలుగు తెచ్చేందుకు నిరంతరం శ్రమిస్తున్నాం. పది సూత్రాలతో స్వర్ణాంధ్ర –2047 విజన్ ను ఆవిష్కరించాం. ఇందులోని పది సూత్రాల ద్వారా తెలుగు జాతిని ప్రపంచంలో నెంబర్ 1 చేసేందుకు అడుగులు వేస్తున్నాం. వీటిలో ప్రధమ సూత్రం జీరో పావర్టీ. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ఉద్దేశించిందే %ూ%4 విధానం (పబ్లిక్ –ప్రైవేటు– పీపుల్–పార్టనర్షిప్).

ఉమ్మడి రాష్టంలో 1995లో అమలు చేసిన సంస్కరణలు, తెచ్చిన పాలసీలతో కోట్లాది మంది ప్రజల జీవితాలు మారాయి. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా నాడు తీసుకువచ్చిన %ూ%3 (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్) విధానంతో ఉపాధి, సంపద సృష్టి జరిగింది. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన వాళ్లు సైతం నాటి అవకాశాలతో ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. అనేక వర్గాల వారు దేశ, విదేశాల్లో మంచి స్థానాలకు చేరుకున్నారు. గ్లోబల్ సిటిజన్స్ గా వెళ్లి...నేడు గ్లోబల్ లీడర్స్ అవుతున్నారు. అత్యధిక తలసరి ఆదాయం సాధించి తెలుగు ప్రజల సత్తా చాటుతున్నారు. నాటి సంస్కరణ ఫలాలు అన్ని వర్గాలకు చేర్చాల్సిన బాధ్యత ఉంది. ఇప్పటికీ లక్షల కుటుంబాలు పేదరికంలోనే ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం నేటికీ ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంతో మంది కటిక పేదరికంలోనే ఉన్నారు. విద్య, వైద్యం, పౌష్టికాహారం, తాగునీరు వంటి కనీస అవసరాలు కూడా తీరని పరిస్థితిలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితిని మార్చేందుకు, సమాజాన్ని శక్తివంతంగా చేసేందుకు పీ4 విధానాన్ని ప్రతిపాదించి నేడు విధాన పత్రాన్ని ఆవిష్కరిస్తున్నాను. తమ శక్తి యుక్తులతో, ప్రభుత్వ పాలసీతో సమాజంలో అత్యున్నత స్థానాలకు



చేరుకున్న 10 శాతం మంది ప్రజలు...అట్టడుగున ఉన్న 20 శాతం మంది ప్రజలకు చేయూతనిచ్చి పైకి తేవాలని కోరుతున్నాను. పేద వర్గాల చదువులకు, ఉపాధి అవకాశాలకు, నైపుణ్యం పెంచేందుకు ఒక పద్ధతి ప్రకారం చేయూతనిస్తే వారి కుటుంబాలు నిలబడతాయి. సమాజంలో వెనుకబడిన వర్గాలకు అవసరమైన నాలెడ్జ్, సాంకేతికతను అందించి మార్గ నిర్దేశనం చేసి వారి జీవితాల్లో వెలుగులు తేవచ్చు. ఎవరు ఎక్కడ స్థిరపడినా వారి మాతృ భూమిలో ఒక వ్యక్తికో, ఒక కుటుంబానికో, ఒక సమూహానికో, ఒక గ్రామానికో, ఒక ప్రాంతానికో చేయూతను అందించి వారి జీవన ప్రమాణాలు పెంచవచ్చు.

### 2047 నాటికి ప్రపంచంలోనే నంబర్ వన్‌గా తెలుగు ప్రజలు

ఏజీ అండ్ పీ ప్రథమ్ సహజ వాయువు పైపులైన్‌ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుచానూరులో ఇంటింటికీ గ్యాస్ పంపిణీ పథకానికి ఆయన శ్రీకారం చుట్టారు. పథకాన్ని ప్రారంభించిన చంద్రబాబు ఓ ఇంట్లోకి వెళ్లిన వారిని ఆప్యాయంగా పలకరించారు. సిలిండర్ గ్యాస్, పైప్ లైన్ గ్యాస్ మధ్య తేడాలను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం తానే స్వయంగా స్టవ్ వెలిగించి టీ పెట్టారు. ఆ తర్వాత పర్యావరణహిత ద్విచక్రవాహనాలు ప్రారంభించారు. జెండా ఊపి సీఎన్‌జీ వాహనాల ర్యాలీ ప్రారంభించారు. ”తిరుచానూరులో గ్యాస్ వాడుతున్న ఓ ఇంటిని పరిశీలించడం జరిగింది. కట్టెలపొయ్యి నుంచి గ్యాస్ పైపు లైన్ వరకూ రాష్ట్రం ఎదగడం సంతోషంగా ఉంది. అంతరాయం లేని గ్యాస్ అందుబాటులోకి రావడం సంతోషం. త్వరితగతిన అనుమతులు ఇవ్వడం ద్వారా తిరుపతి జిల్లాలో 51 పరిశ్రమలకు గ్యాస్ కనెక్షన్ ఇవ్వడం జరిగింది. గ్రీన్ ఎనర్జీ ద్వారా భవిష్యత్తులో 7.5 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. పర్యావరణహిత ప్రాజెక్టులను రాష్ట్రంలో ప్రోత్సహిస్తాం. సూర్యఘర్ కుసుమ్ ద్వారా ప్రతి ఇంటికీ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రోత్సాహకాలు ఇస్తున్నాం. గ్రీన్ ఎనర్జీ హబ్‌గా ఏపీని తయారు చేస్తాం.

ప్రతి ఇల్లు, పరిశ్రమ పైపుడ్ గ్యాస్ లైన్ ద్వారా అనుసంధానం జరగాలని కోరుకుంటున్నా. తక్కువ వ్యయంతో ఎక్కువ మంది ప్రజలు, పరిశ్రమలకు ప్రయోజనం జరగాలి. ఏజీ అండ్ పీ ప్రథమ్ రానున్న రోజుల్లో 10 వేల ఉద్యోగాలు, రూ.10 వేల కోట్ల పెట్టుబడితో ముందుకు రావడం సంతోషంగా ఉంది. దేశంలో 1999 నుంచి విద్యుత్ రంగంలో సంస్కరణలు అమలు చేసిన ఘనత మనకే దక్కుతుంది. జపనీయుల వలే తెలుగు ప్రజలు 2047 నాటికి ప్రపంచంలో నెంబర్ వన్‌గా ఉంటారు. కష్టపడి పని చేసే స్వభావం తెలుగు ప్రజల్లో ఎక్కువ. అదే స్వభావం నంబర్ వన్‌గా మార్చుతుందని ఆకాంక్షిస్తున్నా. సంక్రాంతి పండగ కోసం దేశ, విదేశాల నుంచి స్వగ్రామాలకు తరలివస్తున్న తెలుగు ప్రజలకు స్వాగతం పలుకుతున్నా. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని” చెప్పారు.

సమాజంలో తమకు లభించిన అవకాశాలను అందిపుచ్చుకుని ఆయా రంగాల్లో అగ్రస్థానాల్లో ఉన్నారు. అలాంటి వాళ్లు సమాజానికి తమవంతు తిరిగి ఇచ్చేందుకు ఆలోచనలు అమలు చేయాలి. ఉన్నత స్థానాల్లో ఉన్న వాళ్లు, ఎన్ఆర్ఐలు తమకు తెలిసిన పేదలకు మెంటర్‌గా ఉండడం, అవకాశాలు కల్పించడం, అండగా ఉండడం ద్వారా సమాజంలో పెనుమార్పులు తీసుకురావచ్చు. నాడు జన్మభూమి స్ఫూర్తితో చేపట్టిన కార్యక్రమాలు గ్రామాల్లో అద్భుత ఫలితాలను ఇచ్చాయి. నాడు ఇచ్చిన పిలుపుతో ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి అనేక గ్రామాల రూపురేఖలు మార్చారు. నేడు అదే స్ఫూర్తితో అట్టడుగున ఉన్న పేదలకు అవకాశాలు కల్పించి వారిని పైకి తెచ్చేందుకు ముందుకు రావాలని పిలుపునిస్తున్నాను.పేదరికం లేని సమాజం మా నినాదం, మా విధానం. ప్రగతికి ప్రతిబంధకంగా ఉన్న పేదరికాన్ని రూపుమాపడం మా లక్ష్యం. ప్రభుత్వం చేసే కార్యక్రమా లతో పాటు ప్రజలు కూడా భాగస్వాములు అయితే ఈ లక్ష్యాన్ని చేరుకోవచ్చు. రాష్ట్ర ప్రజలతో పాటు పండుగకు సొంత ఊళ్లకు వచ్చిన ప్రతి ఒక్కరు దీనిపై చర్చించాలని కోరుతున్నాను. పొరుగువారికి సాయం చేయడం ద్వారా మీరు సాధించిన విజయానికి సార్థకత చేకూరుతుంది. పీ4 విధానంపై ప్రతి ఒక్కరి సలహాలు, అనుభవాలు, ఆలోచనలు, సూచనలు తీసుకునేందుకు మేం సిద్దంగా ఉన్నాం. దీని కోసం ప్రత్యేకంగా ఒక పోర్టల్ తీసుకువచ్చి 30 రోజుల పాటు ప్రతి ఒక్కరి ఆలోచనలు స్వీకరిస్తాం. ప్రజల భాగస్వామ్యంతో జీరో పావర్టీ లక్ష్యాన్ని చేరుకుందాం. తెలుగు జాతిని నెంబర్ 1 చేసే క్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై కలిసి రావాలని ప్రజలను వినమ్రంగా కోరుతున్నాను. పేదల జీవితాలు మార్చే కార్యక్రమంలో నేను సైతం అని ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేలా సంక్రాంతి రోజున సంకల్పం తీసుకోవాలని కోరుతున్నాను. తద్వారా ఆరోగ్య, ఆనంద, అభివృద్ధి ఆంధ్రప్రదేశ్‌ను సాధిద్ధామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.




## రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ఉద్యోగులకు మేలు చేసేందుకు ప్రభుత్వం కృషి


ఉద్యోగులు బాధ్యతాయుతంగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి
మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

4

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# అగ్రహారం వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా తిరుమంజన సేవ





(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 12)

చీమకుర్తి కాండూరి వారి అగ్రహారంలో వేంచేసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతుల ఆధ్వర్యంలో ధనుర్మాస మహెూత్సవ తిరుమంజనం సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. అగ్రహారం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో డిసెంబర్ 16 నుండి ఈ నెల 14 వ తేదీ వరకు నిర్వహిస్తున్న ధనుర్మాస మహెూత్సవ శ్రీ గోదాదేవి తిరుప్పావై వ్రత మహెూత్సహం సందర్భంగా ఆదివారం స్వామి వారికి కైంకర్య పోషకులు మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మీ పద్మావతి దంపతులు ఆధ్వర్యంలో స్వామి వారికి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్థపన తిరుమంజన సేవ, ప్రత్యేక పూల అలంకారాలు, శ్రీ గోదాదేవి వ్రత మహెూత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు, వంశపారంపర్య ధర్మ కర్తలు కాండురి రవి, ప్రవచన చార్యులు శ్రీమాన్ రామానుజాచార్యులు, అర్చక స్వాములు శిద్దా రాఘవరావు దంపతులను పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. శిద్దా రాఘవరావు దంపతులు ఆలయంలో వెంచేసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వెంకటేశ్వరాచార్యులు, ప్రవచనకర్త పంచాంగం రామానుజాచార్యులు, శ్రీ పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి విశేష పూజలు, విష్వక్షేణ ఆరాధన, (తరువాయి 4లో...)

# దమ్ముంటే ప్రజలకు మంచి చేయండి

మేముతలుచుకుంటే మీ అవినీతి ఆటలు సాగవు
చేతకానప్పుడు మండలసమావేశాలు దేనికి
ప్రొటోకాల్ దుర్వినియోగం దుష్ట కూటమి ప్రభుత్వం
యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జనవరి 12)

రాష్ట్రంలో ప్రస్తుతం అవినీతి అరాచక పాలన నడుస్తుందని ఇటువంటి దుర్మార్గపు పాలనలో మనం ఉన్నామని మీకు దమ్ముంటే ప్రజలకు మంచి పరిపాలన అందించి చూపమని యర్రగొండపాలెం ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. యర్రగొండపాలెంలోని వైఎస్సార్ సీపీ క్యాంపు కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శతాబ్దాల రాజకీయ చరిత్ర కలిగిన రాష్ట్రంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేపడుతున్న అవినీతి అరాచక పాలనను ఏనాడు రాష్ట్ర ప్రజలు చూడలేదన్నారు.



ఇటువంటి ప్రభుత్వానికి మేము మద్దతిచ్చామా అంటూ ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 6 ,7 నెలల కాలంలోనే రాష్ట్రంలో అవినీతి అరాచకాలు ఎన్నడూ లేనంతగా పెరిగాయన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో హత్యా రాజకీయాలు సమస్యల పై ప్రశ్నించిన ప్రజల పై క్రిమినల్ కేసులు పెట్టించి, హామీలను నెరవేర్చాలని కోరిన ప్రజలను ఆనగదొక్కటం ప్రస్తుతం కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కిందన్నారు. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వాన్ని ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరడం తప్ప అంటూ ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నియంత పాలన కొనసాగిస్తుందని నియంతృత్వ పాలన కొనసాగించిన ఏ ప్రభుత్వానికి భవిష్యత్తు ఉండదన్న విషయాన్ని వారు తెలుసుకోవాలి అన్నారు. ముఖ్యంగా చెప్పుకొని వలసింది దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేసిన ఘనత కేవలం కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందన్నారు. మన పశ్చిమ ప్రాంతంలో గతంలో ఆరోగ్యశ్రీ పథకం పేదలకు వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. కానీ ప్రస్తుతం ఎవరైనా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నమోదు చేసుకుంటే ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ఏదైనా ఆకస్మిక ప్రాణాపాయం సంభవిస్తే వారి ప్రాణాలను కోల్పోవాల్సిన పరిస్థితి కూడా ప్రభుత్వంలో జరుగుతుందన్నారు. చివరకు అంబులెన్సులు కూడా ఇవ్వలేని స్థితిలో ప్రస్తుత ప్రభుత్వం ఉందన్నారు. అడ్డగోలు హామీలతో అధికారం చేపట్టిన కూటమి ప్రవృతం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన పెద్ద బహుమతి ఆరోగ్యశ్రీని పక్కన పెట్టడమే అన్నారు. మండలంలోని ఒక బాధితుడు రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు వైద్య సదుపాయం కల్పించకపోవడంతో పక్క రాష్ట్రమైన తెలంగాణలో నిమ్స్ వైద్యశాలలో లక్షలు ఖర్చు చేసి చికిత్స పొందుతున్నాడన్నారు. నియోజకవర్గ పరిస్థితి ఎలా ఉందంటే స్థానికంగా ఉన్న కొందరు నాయకులు ముడుపులు చెల్లిస్తే ఏదైనా చేస్తాము లేని పక్షంలో నీతో మాకు పని లేదు అన్న రీతిలో ఇన్‌ఛార్జి ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. గతంలో దివంగత రాజశేఖరరెడ్డితో పాటు జగనన్న సైతం పరిపాలన కొనసాగించారు కానీ ఇలా కక్షపూరిత రాజకీయాలు చేయడం కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 6, 7 నెలల కాలంలోనే రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన విమర్శించారు. చివరకు నీరు ఇవ్వలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం చేరిందన్నారు. మండువేసవిలో నీరు ఇవ్వలేదంటే అదొక పద్ధతిని కానీ, ఈ పరిస్థితుల్లోనే నీరు ఇవ్వలేదంటే రానున్న రోజుల్లో నీరు ఇచ్చే పరిస్థితి ఈ ప్రభుత్వానికి ఉంటుందా అంటూ ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు వెంకన్న స్వామి శాపం కూటమి ప్రభుత్వానికి దక్కిందని ఆయన అన్నారు. అధికారం చేపట్టిన వెంటనే గత ప్రభుత్వం ఎటువంటి తప్పిదాలు చేయకున్నా లడ్డూలలో పశువుల కొవ్వు కలిపారంటూ అసత్య ఆరోపణలు చేసిందన్నారు. అందుకు తగిన విధంగానే సనాతన ధర్మం పేరిట మరో నాయకుడు తన నటనను ప్రజలకు చూపారన్నారు. అందుకే వెంకన్న స్వామి ఇలా కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను ప్రజలకు వివరించే రీతిలో శాపాన్ని తెలియజేస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వం త్వరలోనే చేసిన తప్పిదాలను ప్రజలకు వివరించే రోజు దగ్గరలోనే ఉందన్నారు. నియోజకవర్గంలో పరిస్థితి దారుణంగా ఉందని ఆయన విమర్శించారు. సాక్షాత్తు అదే పార్టీకి చెందిన వ్యక్తుల వద్ద నుండి ముడుపులు పుచ్చుకొనడానికి కూటమి నాయకులు ప్రయత్నిస్తున్నారంటే ఇక్కడ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి ఎక్కడా ఎన్నడూ లేని విధంగా రేషన్ బియ్యం అమ్మకాలలో కూటమి ఇసుక, మట్టి కుంభకాణాలలో కూటమి నాయకులు అదే పార్టీకి చెందిన నాయకులను ఇబ్బందులకు గురి చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారంటే నియోజకవర్గ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఇటువంటి అవినీతి, అరాచక పరిపాలన కొనసాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంతో పాటు స్థానికంగా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వారికి సైతం ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొంత కిరణ్‌గౌడ్, నాయకులు ఒంగోలు మూర్తిరెడ్డి, ఉడుముల శ్రీనివాసరెడ్డి, కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, ఏకుల ముసలారెడ్డి, షేక్ వలి, ఎర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద బోధనల నుంచి స్ఫూర్తి పొందాలి

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 12)

స్వామి వివేకానంద బోధనల నుంచి స్ఫూర్తి పొందాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకుని ఒంగోలులోని కొత్తపట్నం బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియాలతో కలిసి ఆయన పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రకటించిన విజన్ డాక్యుమెంట్లో కూడా యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన, ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారయ్యేలాగా ప్రాధాన్యం ఇచ్చారని గుర్తు చేశారు. వివేకానందను ఆదర్శంగా తీసుకొని ఎంచుకున్న రంగాలలో యువత ఉన్నత స్థానాలకు ఎదగాలని మంత్రి పిలుపునిచ్చారు. నూకసాని బాలాజీ మాట్లాడుతూ భారతీయ విలువలను ప్రపంచానికి చాటిన గొప్ప మేధావి వివేకానంద అని కొనియాడారు. మేయర్ మాట్లాడుతూ జ్ఞాన సముపార్జనలో వివేకానందుడిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా జనాభాలో 40% యువత ఉన్నట్లు చెప్పారు. యువశక్తిని వినియోగించుకుని జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడపడంపై అధికార యంత్రాంగం దృష్టి సారించిందన్నారు. ఇటీవల తాను రూపొందించిన

# హత్య కేసులో ముద్దాయిలు అరెస్టు

ప్రతిభ చూపిన పోలీస్‌లను అభినందించిన ఎస్పీ దామోదర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 12)

హత్య కేసులోని ముద్దాయిలను స్వల్ప వ్యవధిలోనే అరెస్టు చేసిన పోలీసులను జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందించారు. ఈ మేరకు ఆదివారం ఒంగోలులోని ఎస్పీ కార్యాలయంలో మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు కేసు వివరాలను తెలిపారు. మార్కాపురం మండలం కె కొత్తపల్లి గ్రామానికి చెందిన ఈర్నపాటి సుబ్బలక్ష్మమ్మ 30 సంవత్సరాల క్రితం ముద్దాయి అయిన ఈర్నపాటి పెద్ద వెంకటేశ్వర్లుతో వివాహమైంది. అయితే ఆమె వెంకట నారాయణతో చనువుగా ఉంటుంది. దీంతో ఈర్నపాటి చిన్న వెంకటేశ్వర్లు, ఈర్నపాటి వెంకట రమణ వారికి తెలిసిన మరో ఇద్దరితో కలిసి వెంకట నారాయణను గొడ్డళ్ళతో నరికి చంచారు. 9 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించి 2019 సంవత్సరంలో జైలు నుంచి బయటికి వచ్చినట్లు, ఆతర్వాత కూడా ఫిర్యాది తన పద్ధతి మార్చుకోకుండా ఉన్నట్లు ముద్దాయిలు అనుమానముతో కుటుంబ పరువు తీస్తున్నదని, ఆస్తి విషయంలో కూడా వారితో గొడవపడుతూ ఉన్నదని, కేసులు పెట్టి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నదనే కారణంతో ఆమె భర్త పెద్ద వెంకటేశ్వర్లు ఇద్దరు తమ్ముళ్ళు చిన్న వెంకటేశ్వర్లు, వెంకట రమణయ్య ఆమెను చంపాలనే ఉద్దేశంతో ఒక నేర పూరిత మైన కుట్ర పన్ని కుట్రలో బాగంగా ఈనెల 9వ తేది సాయంత్రం కోమటి కుంట జంక్షన్ నుండి జమ్మనపల్లి వెళ్ళే రోడ్డులో కోమటి కుంట జంక్షన్‌కు 2 కిలో మీటర్ల దూరంలో సుబ్బలక్ష్మమ్మ, ఆమె మనుమరాలు ఏడుమల్ల రాదాలు తన యొక్క స్కూటీ మీద కె కొత్తపల్లి గ్రామం నుండి మార్కాపురం వైపుకు వస్తుండగా పెద్ద వెంకటేశ్వర్లు, చిన్న రమణయ్యల ప్రోద్బలంతో ఈర్నపాటి చిన్న వెంకటేశ్వర్లు, వెంకట రమణయ్య యొక్క టిప్పర్ లారీతో చంపాలనే ఉద్దేశ్యంతో స్కూటీ వెనుక వైపు నుండి వెంబడించి టిప్పర్‌తో గుద్దగా సుబ్బలక్ష్మమ్మ మనువరాలు రాదా రోడ్‌పై పడి చనిపోగా సుబ్బలక్ష్మమ్మ చనిపోకుండా కదలికలు చేస్తుండడంతో చిన్న వెంకటేశ్వర్లు టిప్పర్ దిగి కర్ర తీసుకొని ఆమెపై హత్య ప్రయత్నం చేయబోతుండగా ఇంతలో రోడ్డులో జనాలు రావడం గమనించిన చిన్న వెంకటేశ్వర్లు అక్కడినుండి పారిపోయినట్లు, వారి పై మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్‌లో హత్య నేరం నమోదు కాబడినది. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు మార్కాపురం యు నాగరాజు పర్యవేక్షణలో మార్కాపురం సిఐ పి సుబ్బారావు, సిబ్బంది బఅందాలుగా ఏర్పడి ముద్దాయిల కోసం గాలిస్తుండగా మధ్యాహ్నం పైన తెలిపిన ఇద్దరి ముద్దాయిలను సిఐ పి సుబ్బారావు అదుపులోనికి తీసుకొని విచారించారు. పెద్ద వెంకటేశ్వర్లు తన ఇద్దరి తమ్ముళ్ళతో కలసి ఎలాగైనా తన భార్య సుబ్బలక్ష్మమ్మను చంపాలని ఒక పథకం ప్రకారం నేరపూరితమైన కుట్ర పన్ని, టిప్పర్‌తో గుద్దించి సుబ్బలక్ష్మమ్మను హత్య చేయబోయి ఆమె మనువరాలు అయిన రాధను హత్య చేసినట్లు ఒప్పుకొనగా వారిలో చిన్న వెంకటేశ్వర్లు, వెంకట రమణయ్యలను కోర్ట్‌లో హాజరు పరిచారు. వారికి రిమాండ్ విధించారు. హత్యకేసులో త్వరిత గతిన పురోగతిని చూపించి హత్య జరిగిన రెండవ రోజే ముద్దాయిలను అరెస్ట్ చేయుటలో ప్రతిభ చూపిన మార్కాపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి యు నాగరాజు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి సుబ్బారావు, మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ అంకమరావు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందించారు.

# అగ్రహారం వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా తిరుమంజన సేవ






తోమాల సేవ, సహస్ర నామార్చన, తిరుప్పావై సేవా కాలం, పాశురం సమర్పణ శిద్దా రాఘవరావు దంపతులు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం వేద పండితులు శిద్దా రాఘవరావు దంపతులకు వేద ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాలు, స్వామి వారి శేష వస్త్రాలు అందచేసారు. ఆలయ జీర్ణోద్ధరణ ప్రధాన కైంకర్య పోషకులు శిద్దా హైమవతి, శిద్దా వెంకటేశ్వరావు దంపతులు, శిద్దా హనుమంతరావు దంపతులు, శిద్దా సూర్య ప్రకాశరావు దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా భరత్ దంపతులు, కొప్పరావురి ఉదయ్, శిద్దా సురేష్, శిద్దా బాలాజీ, శిద్దా వారి కుటుంబ సభ్యులు పాల్గొని స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. మారం వెంకారెడ్డి, బొమ్మిశెట్టి కిరణ్ కుమార్, కోట బాలకృష్ణరావు, తదితరులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు భక్తులకు తీర్ధసాదాలు అందించారు.

## రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ఉద్యోగులకు మేలు చేసేందుకు ప్రభుత్వం కృషి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 12)**

రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు మేలు చేసేందుకు కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ప్రభుత్వం పోలీసు ఉద్యోగులకు జిపిఎఫ్, సిపిఎస్, సరెండర్ లీవుల బకాయిలు చెల్లించి నందుకు గాను ఆదివారం తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పలువురు పోలీసు ఉద్యోగులు కలసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, మంత్రి డోలాకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ సంక్రాంతి కానుకగా ప్రభుత్వ ఉద్యోగులు, రైతులు, విద్యార్థులు, చిరు వ్యాపారులకు, కాంట్రాక్టర్లు, పోలీసు సిబ్బందికి బకాయిలు చెల్లించేందుకు రూ.6,700 కోట్లు విడుదల చేసినట్టు మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని ఉద్యోగులు ఏ సమస్యలున్నా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. ఉద్యోగులంతా బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి డోలా సూచించారు.

## సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 12)**



ప్రజలందరికీ ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భోగ భాగ్యాలనిచ్చే భోగి పండుగను, సరదాలు తెచ్చే సంక్రాంతిని, కమ్మని కనుమ పండుగలను బంధు మిత్రులతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు ఆకాంక్షించారు.

## స్వామి వివేకానంద బోధనల నుంచి స్ఫూర్తి పొందాలి

విజన్ డాక్యుమెంటులో కూడా ఈ కోణంలో ప్రాధాన్యం ఇచ్చినట్లు చెప్పారు. యువజన దినోత్సవం సందర్భంగా ఇటీవల నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలు అయిన వారికి అతిథులు ఈ సందర్భంగా ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు ప్రదానము చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర కమిషనర్ వెంకటేశ్వరరావు, నెహ్రూ యువ కేంద్రం అధికారి కమల్ సా, జిల్లా యువజన సంక్షేమ శాఖ, స్టెప్ సిఈఓ శ్రీమన్నారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.








# పివిఆర్ మున్సిపల్ స్థలం క్రీడలకు మాత్రమే ఉపయోగించాలి

**- ప్రైవేట్ కార్యక్రమాలకు ఉపయోగించరాదు - ఆట స్థలంలో నిరసన తెలిపిన క్రీడాకారులు**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 12)**

పివిఆర్ మున్సిపల్ బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్‌కి సంబంధించి 2017లో యువజన క్రీడా సమాఖ్య తరపున హై కోర్టు లో పిల్314/2017 వేసి ఉన్నారు. పివిఆర్ గ్రౌండ్ క్రీడలు మాత్రమే, పిల్లలు ఆడుకోవడానికి మాత్రమే నిర్వహించుకోవాలని పిల్ వేసి ఉన్నారు. దీనిలో కలెక్టర్, జెసి, ఒంగోలు మున్సిపల్ కమీషనర్ వీళ్ళను ప్రతివాదులుగా చేసి నోటీసులు సర్వ్ చేసారు. వీళల్లో కలెక్టర్, జెసి , ఎక్సపార్టీ అయ్యారు. అనంతరం మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ అప్పియర్ అయ్యారు. వారు కూడా ఈ గ్రౌండ్ క్రీడలు నిర్వహించడానికి మాత్రమే ఉపయోగిస్తామని, ఇతర కార్యక్రమాలకు దేనికి వాడమని కోర్టు వారికి తెలపడం వలన కోర్టు వారు అదే ఆర్డర్ పాస్ చేసారు. ఈ ఆర్డర్ కాపీని, నోటీసులను వారికి డైరెక్ట్ గా అందచేసాము. కానీ తరువాత కాలంలో దీపావళి క్రాకర్ల అమ్మకాలు, ఎన్టీఆర్ కళా పరిషత్ నాటకాలు, మాగుంట వారి వర్ధంతి కార్యక్రమాలు నిత్యం చేస్తూ ఉన్నారు. ఎన్ని సార్లు విన్నవించున్నా పట్టించుకోకుండా యదావిధిగా ఆయా కార్యక్రమాలు నిర్వహించుచున్నారు. 2022 డిసెంబర్ అప్పటి ప్రభుత్వం వారు ఈ కోర్టు ఆర్డర్ బేస్ చేసుకొని కోర్టు ఆర్డర్ ప్రకారం అక్రమం గా నిర్మించిన కళా ప్రాంగణాన్ని కూల్చేశారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కళా పరిషత్ మళ్ళీ నిర్వహించాలని పివిఆర్ గ్రౌండ్ లో ఈనెల 18 నుండి ఫిబ్రవరి 2 వరకు కార్యక్రమాలు జరగనున్నాయి. అయితే క్రీడా సమాఖ్య వారు ఈ గ్రౌండ్ క్రీడలు ఆడుకోవడానికి మాత్రమే అని ఇతర ప్రైవేట్ కార్యక్రమాలు జరగటం వల్ల క్రీడాకారులకు ఇబ్బంది కలుగుతుందని పి.వి.ఆర్ గ్రౌండ్ లో నిర్మిస్తున్న ఎన్టీఆర్ కళాపరిషత్ ఏర్పాట్లను అడ్డుకొని అక్కడ ఆడుకుంటున్న క్రీడాకారులు అందరూ తీవ్ర నిరసన తెలపడం జరిగింది. అక్కడికి చేరుకున్న ఎన్టీఆర్ కళాపరిషత్ నిర్వహిస్తున్న నిర్వాహకులు ఈదర హరిబాబు అక్కడికి రావడంతో ఈరోజు ఇరు వర్గాలు మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదం జరగడం వల్ల పోలీస్ శాఖ వారు సమయనం పాటించి శాంత పరచినారు. ఒక వారం ముందు ఈ ఆటస్థలంలో క్రీడేతర కార్యక్రమాలు చెయ్యకూడదని, కోర్టు ఆర్డర్ ప్రకారం నడచుకోవాలి అని లీగల్ నోటిసు జారీ చేసారు. ఆదివారం ఉదయం ఇరువర్గాలు వాగ్వివాదం అనంతరం కళాపరిషత్ నిర్వాహకులు కళాపరిషత్తు ఏర్పాటు చేసుకోవడానికి కమిషనర్ అనుమతి ఇచ్చినట్లు మున్సిపల్ కమీషనర్ సంతకంతో ఒక లెటర్ క్రీడాకారులు చూపించగా, ఎలా ఇస్తారు అంటూ క్రీడాకారులు కమీషనర్‌ని వివరణ కోరగా తనకు తెలియదు అన్నట్లు సమాచారం. కాబట్టి సోమవారం కమిషనర్‌ను కలసి దీని మీద వివరణ తీసుకొని దానికి అనుగుణంగా కార్యక్రమాలు చేయాలని నిర్ణయించుకున్నారు.






## కులమతాలకతీతంగా ఏటి పండుగ

**భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా పకడ్బందీగా నిర్వహించాలి**
**ఏర్పాట్లును పరిశీలించిన టిడిపి సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి**




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 12)**

ప్రతి ఏడాది జరిగే ఏటి పండుగను కుల మతాలకతీతంగా జరుపుకుంటారని, అందుకు సంబంధించిన ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక పెన్నా నది తీరంలో ఈనెల 16న జరగనున్న ఏటి పండుగ ఏర్పాట్లను వేమిరెడ్డి పరిశీలించారు. మున్సిపల్, విద్యుత్, పోలీస్, తదితర శాఖల అధికారులతో ఆయన ఏటి పండుగ ఏర్పాట్లను పర్యవేక్షించారు. పండుగ కోసం వచ్చే వేలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. ముఖ్యంగా భక్తుల కోసం త్రాగునీరు, భక్తులకు వసతి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని పండుగ జరిగే ప్రాంతంలో చెత్తాచెదారాలు లేకుండా పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఆయా శాఖల అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## యువతను ప్రోత్సహించడానికి టోర్నమెంటులు మెంట నరసింహారావు

**(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 12)**



యువతను ప్రోత్సహించడానికి క్రికెట్ టోర్నమెంట్ను ఏర్పాటు చేసినట్లు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో జరుగుతున్న మెగా ఉగ్ర అన్న టోర్నమెంట్ స్థానిక ఎర్రమట్టి గ్రౌండ్ లో సంక్రాంతి పర్వదినం సందర్భంగా క్రికెట్ టోర్నమెంటును టిడిపి నాయకులు మెంట నరసింహారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలతో సంబంధం లేకుండా టోర్నమెంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు టోర్నమెంట్‌లో పాల్గొనవచ్చని ఆయన అన్నారు. తాము ఊహించిన దాని కంటే పై చిలుకు టీంలు నమోదు చేసుకొన్నారని, పోటీలను తప్పనిసరిగా ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.

## ఆత్మగౌరవంతో పాటు దేశంపై గౌరవం ఉండాలి

**ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి**




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 12)**

ఒంగోలు జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు శ్రీ వివేకానంద 162వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి ఉపగ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉప గ్రంథపాలకురాలు మాట్లాడుతూ స్వామి వివేకానంద కలకత్తాలో 1863 జనవరి 12న భువనేశ్వరి దేవి, విశ్వనాథ దత్త దంపతులకు జన్మించారు.ఎక్కడైతే స్త్రీ పూజించబడుతుందో, ఎక్కడైతే స్త్రీలు గౌరవింపబడతారో అక్కడే దేవతలు కొలువై ఉంటారు అని వేదాలు బోధించిన మాటను వివేకానంద పాటించేవారు. వివేకానంద పుట్టినరోజునే యువజన దినోత్సవం గా ప్రభుత్వం ప్రకటించింది. వివేకానంద పడి లేచిన కెరటమే నాకు ఆదర్శమని, నాస్తికత్వం దేవునిపై భక్తీ లేకపోవడం కాదు. ఆత్మవిశ్వాసము లేని వ్యక్తులు నాస్తికులని వివేకానంద తెలిపారు. ఆత్మగౌరవంతో పాటు దేశంపై గౌరవం ఉండాలని. జాతి పై గౌరవం ఉండాలని ప్రబోధించారన్నారు. అనంతరం చదవటం మాకిష్టం కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పిల్లలతో పుస్తక పఠనం చేయించడం జరిగింది. తదుపరి పిల్లలతో నీతి కథలు మరియు పంచతంత్రం కథలు చదివించడం జరిగింది. తదుపరి పిల్లలతో సొంతంగా కథలు చెప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కె సంపూర్ణమ్మ, డి సందీప్, యస్ అనిల్ బాబు, పాఠకులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు





(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 12)

స్థానిక ఎల్బీఎస్ నగర్ రెండో లైన్‌లో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ముగ్గుల పోటీలను నిర్వహించారు. మగువలు పోటీపడి వేసిన రంగు రంగుల రంగవల్లుల ముత్యాల ముగ్గులు చూపరులను కట్టిపడేశాయి. సంక్రాంతి శోభ ఉట్టిపడేలా, దీపాలంకరణలతో భారీ ముగ్గులు వేసి మహిళలు తమ కళా నైపుణ్యాలను ప్రదర్శించారు.మండల సమన్వయ కర్త తిరువీధి పద్మావతి దేవి ఆధ్వర్యంలో జ్యోతి ఫ్యాషన్స్ వారు ముగ్గుల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులను అందించారు.

## ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో చదవటం మాకు ఇష్టం కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 12)

మండల కేంద్రమైన ఉలవపాడు గ్రంథాలయంలో ఆదివారం గ్రంథాలయ పాలకుడు డి ఆధ్వర్యంలో విద్యార్థులకు చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల చేత వివిధ రకాల నీతి కథల పుస్తకాలు చదివించడం జరిగింది. ఈ పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థులలో మంచి భావనలు నాలెడ్జ్ తిరుగుతుందని విద్యార్థులను తల్లిదండ్రులు గ్రంథాలయాన్ని పంపించడం ద్వారా వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని గ్రంథాలయ పాలకుడు డి కోటేశ్వరరావు తెలియజేశారు. అదేవిధంగా ఉలవపాడు గ్రంథాలయానికి అనుసంధానమైన చాకిచెర్ల గ్రంథాలయంలో లైబ్రరీయన్.రాణమ్మ ఆధ్వర్యంలో చదవటం మాకు ఇష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు.

## లక్ష్మి నృరసింహస్వామి వారిని దర్శించుకున్న కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర





(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జనవరి 12)

మర్రిపూడి కొండపై వెలసిన ప్రసిద్ధ పృధులగిరి లక్ష్మి నృరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి. ఆదివారం ఉగ్ర ఇలవేల్పుగా భావించే లక్ష్మీనరసింహస్వామి వారిని ఎమ్మెల్యేగా గెలుపొందిన మొట్ట మొదటిసారిగా దర్శించుకున్నట్లు ఆయన తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం అదృష్టంగా భావించినట్లు తెలిపారు. గతంలో కూడా ఎన్నికలకు ముందు, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత స్వామివారిని దర్శించుకున్న పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఉగ్ర నరసింహారెడ్డి, మరి కొందరు ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఈ సందర్భంగా స్వామివారికి మొక్కుబడులు చెల్లించారు. ఎమ్మెల్యేతో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కనిగిరి పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాస్‌రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, ఇందిరా ప్రసూన, పార్వతి, నారాయణమ్మ, దొరసాని, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




### ఘనంగా 1991నుండి 1995 బ్యాచ్ విద్యార్థులు కలయిక
### గురువులకు ఆత్మీయ సత్కారం
### ఆటపాటలతో సందడి చేసిన మిత్రులు

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 12)

స్థానిక జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు 30 సంవత్సరాలు క్రితం కలిసి చదివిన విద్యార్థులు అందరూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకుని ఆటపాటలతో సందడి చేశారు. ప్రస్తుతం వారంతా ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఇన్నేళ్ల తర్వాత వారంతా ఒకే చోట కలుసుకొని గత జ్ఞాపకాలను నెమర వేసుకుంటూ ఆనందంగా గడిపారు, పాఠశాలలో 1991 నుండి1995 సంవత్సరం దాకా చదువుకున్న విద్యార్థులు అందరూ ఆదివారం ఆత్మీయ సమ్మేళ నిర్వహించుకున్నారు. ఇందుకు తాము చదువుకున్న పాఠశాల వేదికయ్యింది, పాత స్నేహితులందరూ ఒకే చోట కలవాలని వారు అందరూ మూడు నెలల నుంచి అందరి నెంబర్లు స్వీకరించి, అందరూ రావాలని ఆహ్వానించారు, దీంతో ఆత్మీయ సమ్మేళనకు 50 మందికి పైగా హాజరయ్యారు, ఇన్నేళ్ల తర్వాత చిన్ననాటి స్నేహితులు చూసుకొని ఉద్వేగానికి లోనయ్యారు, చిన్ననాటి నుండి వారు చేసిన అల్లరి పనులు, సరదాలు గుర్తుతెచ్చుకొని రోజంతా గడిపారు. మధ్యాహ్నం భోజనం తర్వాత వారంతా ఆటపాటలతో సందడి చేశారు, తమకు చదువు నేర్పిన గురువులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. తొట్టెంపూడి సుబ్బారావు, వాసుదేవరావ్ హాజరయ్యారు, శిష్యులందరును పేరుపేరునా వివరాలడిగి క్షేమ విచారాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులందరూ గురువులకు పూలదండ్రుల వేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించి వాళ్ల కాళ్ళకి నమస్కరించారు. ఈ కార్యక్రమం ముందుగా మృతి చెందిన గురువులకు బావున్నారాయన, విలియం కేరి, కృష్ణపరావు, రమణయ్య మాస్టర్లకు మృతి చెందిన తోటి విద్యార్థులు నేలపాటి సుధీర్, లేలపల్లి చంద్రకళ, తెల్ల నిరంజన్, వరమ్మ, నరసింహాచారి లకు సంతాప సూచికంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా చేయడానికి పూర్వ విద్యార్థులు కాకర్ల కిరణ్ కుమార్,వరపల్ల బాలకృష్ణ, మధువర్తి హైమావతి, నేలపాటి మాధవరావు, స్వయంపాకల పవన్ కుమార్, వసంతరావు, ఆరికట్ల ప్రసాద్, పాలడుగు రంగారావు, చెన్నారెడ్డి మాధవ, సన్నపరెడ్డి మాల్యాద్రి, మల్లికార్జున, సాదు బ్రహ్మయ్య ఈ కార్యక్రమానికి ముఖ్యపాత్ర వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకట్రావు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు శ్రీగిరిలో అచ్చ తెలుగు అవధాని

### శ్యామలానంద ప్రసాద్‌చే ప్రవచనం

### 13 నుంచి 15వ తేదీ వరకు శ్రీగిరిలో ధనుర్మాస విశేష ఉత్సవాలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 12)



ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస విశేష ఉత్సవాలను ఈ నెల 13 నుండి 15 తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి.. కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణా రావు.. ఆలయ ధర్మకర్తలు వెల్లడించారు. 13 వ తేదీ సోమవారం సాయంత్రం 6.30 గంటలకు శ్రీవారి శేష వాహన సేవ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు.. అచ్చ తెలుగు అవధాని, అవధాన కళా సరస్వతి డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ ధనుర్మాస వైభవం అనే అంశంపై ఉపన్యసిస్తారని వివరించారు. దేశ విదేశాలలో 500 కు పైగా అవధానాలతో పాటు ఏక దిన సంపూర్ణ సంస్కృతాంధ్ర శతావధానం నిర్వహించిన ఘనత.. అచ్చ తెలుగు అవధానమనే వినూత్న ప్రక్రియను సృష్టి చేసి 50 కి పైగా ప్రదర్శనలు ఇచ్చిన కీర్తి ఖ్యాతి కూడా శ్యామలానంద ప్రసాద్ కు దక్కుతుందని పేర్కొన్నారు. విశ్రాంత సంస్కృత అధ్యాపకులు బహు గ్రంథకర్త తొలి అచ్చ తెలుగు అవధాని కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ ప్రత్యక్ష శిష్యులు అయిన డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ సోమవారం సాయంత్రం శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస వైభవం అనే అంశం పై జరిపే ప్రవచన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు. అలాగే ఈ నెల 14వ తేదీ మంగళవారం సాయంత్రం 6.30 గంటలకు శ్రీవారి ఊంజల సేవ సందర్భంగా ప్రముఖ గాయకులు శ్రీగిరి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు వివిఎస్ వినోద్ కుమార్ చే గాత్ర కచేరీ, 15వ తేదీ బుధవారం సాయంత్రం 6 గంటలకు శ్రీవారి తిరువీధి ఉత్సవం, స్వర్ణ సుబ్బారావు బృందంచే కోలాట ప్రదర్శన జరుగుతాయని శ్రీగిరి ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించాలి

### జాఫర్ కాలవ వద్ద పార్వేట తెప్పోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన టిడిపి సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 12)

మైపాడు రోడ్డు, నవాబుపేట వెలసియున్న శ్రీ భ్రమరాంబికా సమేత మల్లేశ్వర స్వామి ఆలయం ఆధ్వర్యంలో జరిగే పార్వేట తెప్పోత్సవ ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ రెడ్డి విజయభాస్కర్ రెడ్డి పరిశీలించారు. ఆదివారం స్థానిక జాఫర్ కాలువ పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించి స్థానిక కార్పొరేటర్లు తెలుగుదేశం పార్టీ నాయకులకు, అధికారులకు పలు సూచనలు అందించారు. ముఖ్యంగా పారవేట తెప్పోత్సవం జరిగే ప్రాంతాలలో సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. పోలీస్ అధికారులు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగినట్లుగా ఏర్పాటు చేయాలన్నారు. కాలువ చుట్టుపక్కల ఎలాంటి చెత్తాచెదారాలు లేకుండా తొలగించాలనీ, విద్యుత్ అంతరాయాలు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని వేమిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు సంక్రాంతి కళ్యాణ్, వెంకటేశ్వర్లు రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు లెక్కల వెంక రెడ్డి,మద్దూరు సుబ్బా రావు, మద్దూరు వెంకటేశ్వర్లు, దయాకర్, గున్నం బాల్రెడ్డి, గంగాధర్, సిద్ధి రమణారెడ్డి, నారాయణరెడ్డి, హబీబ్ ప్రసన్న, శోభన్, శివ , జనసేన నాయకులు యంద్రపల్లి అనుదీప్‌రెడ్డి, గుత్తి శ్రీకాంత్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## తుప్పుపట్టిన బ్యాలెట్ బాక్స్‌లు చోరీకి యత్నం



### స్థానికులు అరవడంతో పరారైన మహిళ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 12)



ఒంగోలులోని పాత జిల్లా పరిషత్ సమావేశ మందిరం ఆనుకొని ఒక గదిలో తుప్పుపట్టి పోయి, పక్కన పెట్టిన బ్యాలెట్ బాక్సులను గత కొంతకాలంగా నిల్వ ఉంచారు. అది గమనించిన ఒక మహిళ ఆదివారం తెల్లవారుజామున ఆ గోడకు పెద్ద రంధ్రం వేసి లోపలకి చొరబడి బ్యాలెట్ బాక్స్‌లను దొంగతనం చేయడం జరిగింది. ఉదయం 4.30 నుండి 5 గంటల మధ్య దొంగలించి రిక్షా పై తీసుకువెళ్లిపోయే క్రమంలో జిల్లా పరిషత్ ప్రక్కన ప్రగతి భవనంలో టీ కొట్టు నడుపుకునే వ్యక్తి అది గమనించి అరవడంతో అక్కడే రిక్షాను, బ్యాలెట్ బాక్స్‌లను వదిలేసి ఉడాయించిందని ఆయన తెలిపారు. ఆ తర్వాత తాలూకా పోలీసు వారికి సమాచారం అందజేయడంతో అక్కడికి వచ్చి పరిశీలించి ఆ బ్యాలెట్ బాక్సులను జిల్లా పరిషత్ కార్యాలయంలో అందజేశారు.





## షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ

### సొసైటీ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ





(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 12)

షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు కాటమల చెన్నకేశవరావు ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ 2025 క్యాలెండర్ , డైరీ ఆవిష్కరించారు. విజయవాడలోని గురు నానక్ కాలనీలో ఆదివారం జరిగిన ఆవిష్కరణ కార్యక్రమానికి మాజీ ఐఏఎస్ అధికారి ఎస్సీ ఎస్టీ కమిషనర్ మాజీ సెక్రటరీ ఆర్ సుబ్బారావు, మాజీ ఐఆర్ఎస్ అధికారి దేవి ప్రసాద్, ఏపీ హైకోర్టు అడ్వకేట్స్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.డైరీ, క్యాలెండర్ ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఐఏఎస్ సుబ్బారావు మాట్లాడుతూ... కీలక అంశాలను పొందుపరుస్తూ డైరీ,క్యాలెండర్ రూపొందించిన కాటమల చెన్నకేశవరావును అభినందించారు. తర్వాత ఎస్సీ ఎస్టీలపై ఇంకా వివక్ష కొనసాగుతూనే ఉందని వారిపై దాడులు అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. అటువంటిని అరికట్టేందుకు అందరం కలిసి ఐక్యమత్యంగా పోరాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులతో పాటు ఎస్సీ రైటర్స్ ప్రొటెక్షన్ సొసైటీ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కోడి పందాలు, పేకాట, జూదాలు, పాట కచేరీలు నిర్వహిస్తే కఠిన చర్యలు

### ఎస్ఐ వి వేమన హెచ్చరిక




(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 12)

మండలంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామాల్లో కోడి పందాలు, పేకాట, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పొదిలి ఎస్ఐ వి వేమన ఆదివారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. కోడిపందాలు జూదాలు ఆడిన ఎవరైనా ప్రోత్సహించిన, సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో సాంప్రదాయ క్రీడలు అయిన కబాడీ, కోకో, క్రికెట్ మొదలగు క్రీడలు నిర్వహించుకోవాలని, సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఎస్ఐ వేమన కోరారు.

# ఉల్లాసంగా...ఉత్సాహంగా...నారాయణలో సంక్రాంతి క్రీడా సంబరాలు

## సందడి చేసిన మహిళా శక్తి ఎన్ టీం మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి
## క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయి
## పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 12)

నిత్యం పని ఒత్తిడిలో సతమతమవుతున్న మహిళలు అప్పుడప్పుడు ఇటువంటి క్రీడా సంబరాల్లో పాల్గొనడం ద్వారా మానసికోలాసంతోపాటు, ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని స్థానిక నారాయణ మెడికల్ కళాశాల మైదానంలో జరిగిన మహిళా శక్తి ఎన్ టీం సంక్రాంతి క్రీడా సంబరాలు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి సంబరాలను ప్రారంభించారు. మహిళా శక్తి ఎన్ టీం సభ్యుల కేరింతలతో భోగి, సంక్రాంతి,కనుమ పండుగలు ఒకరోజు ముందే వచ్చేసాయా అన్న రీతిలో సంబరాలు జరుపుకున్నారు. భోగి మంటలు, గంగిరెద్దుల నాట్యాలు ఎడ్లబండ్ల విన్యాసాలు అబ్బురపరిచే రంగవల్లులతో నారాయణ క్రీడా మైదానం లో పండుగ వాతావరణం నెలకొంది. 450 మంది ఎన్ టీం మహిళ సభ్యులు క్రీడా సంబరాల్లో నేనా నువ్వా అన్నట్టు పాల్గొన్నారు. అద్యంతం క్రీడా స్ఫూర్తిని నింపే విధంగా వారి మధ్య ఆటల పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ సంక్రాంతి క్రీడా సంబరాల్లో పాల్గొనడం తనకు ఎంతో ఆహ్లాదాన్ని కలిగించాయన్నారు. మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని వాటిని కొనసాగించాలని ఆమె సూచించారు. మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని పని ఒత్తిడిలో సతమత అవుతున్న మహిళలకు ఆటవిడుపుగా ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయి అన్నారు. అనంతరం క్రీడా పోటీలలో గెలుపొందిన మహిళలకు ఆమె బహుమతులు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి జనసేన మహిళ నాయకులు, ఎన్టి మహిళా శక్తి, 28 డివిజన్లకు చెందిన 450 మంది సభ్యులతో పాటు క్లస్టర్ ఇంచార్జ్ రేవతి, విజయ శ్రీ లక్ష్మీ, జానకి, తదితరులు పాల్గొన్నారు.







# ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డితో భేటీ




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 12)

ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల వైఎస్ఆర్ టిఏ ఉపాధ్యాయ సంఘ నాయకులు నెల్లూరు రాంజీ నగర్ ఆఫీసులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని వైఎస్ఆర్ టిఏ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జాలిరెడ్డి ఆధ్వర్యంలో ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల వైఎస్ఆర్‌టిఏ నేతలు, ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ టిఏ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయనను ప్రత్యేకంగా సత్కరించి డైరీలకు రూ.1 లక్ష విరాళంగా అందజేసినందుకు ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# వాహన తనిఖీలు నిర్వహించిన కంభం ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్





(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 12)

బేస్తవారిపేట మండలం పందిళ్ళపల్లి టోల్ గేట్ వద్ద ఇతర రాష్ట్రాల మద్యం రవాణా గురించి, అనధికార మద్యం రవాణా గురించి సంక్రాంతి పండుగ సందర్భంగా చేపట్టిన కార్యాచరణ లో భాగంగా ఇఎస్టీఎస్, మార్కాపురం సిబ్బందితో కలిసి కంభం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్ కొండారెడ్డి వాహన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం తరలించినా, అక్రమంగా మద్యం కలిగి ఉన్నా, అమ్మినా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.

# వివేకానంద విగ్రహానికి నివాళులు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 12)

స్వామి వివేకానంద జయంతి యువ దినోత్సవ సందర్భంగా నెల్లూరు మినీ బైపాస్ నందుగల వివేకానంద విగ్రహానికి మాలలు వేసి జనసేన నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ ఔన్నత్యాన్ని , భారతీయ సంస్కృతిని , ఆధ్యాత్మికత, యోగా, తత్వాలను ప్రపంచ దశదిశలా చాటిన వ్యక్తి స్వామి వివేకానంద. చికాగోలో సర్వమత సమ్మేళన సభలో ఆయన తొలి ప్రసంగం కూడా నేటికీ ప్రపంచం అంతా గుర్తుచేసుకునేదిగానే నిలిచి ఉంది. ఇనుప నరాలు, ఉక్కు కండరాలున్న వందమంది యువకులను ఇస్తే ఈ దేశాన్ని మార్చి చూపిస్తాను అని ఆయన అన్నారు.

ఈ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి యువతరం చేతుల్లోనే ఉన్నదని యువత గురించి చాలా గొప్పగా చెప్పారు. అటువంటి మహోన్నత వ్యక్తి జయంతి సందర్భంగా దేశం మొత్తం జాతీయ యువజన దినోత్సవం జరుపుకుంటు న్నామన్నారు.

కెరటం నాకు ఆదర్శం, లేచి పడుతున్నందుకు కాదు.. పడినా లేస్తున్నందుకు. అంటే ఎన్ని కష్టాలు వచ్చినా, ఎన్ని వైఫల్యాలు ఎదురైనా మళ్లీ తిరిగి పోరాటం చేయాలి అని స్వామి వివేకానంద చెప్పిన మాటలే ఈ రోజు మా యువతరానికి స్ఫూర్తి. ఆ స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు ఎంతోమంది యువత కృషి చేసారు. రెండు సంవత్సరాల క్రితం ఇదే రోజున జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా పవన్ కళ్యాణ్ శ్రీకాకుళంలో "యువశక్తి" అనే సభ నిర్వహించి , దాదాపు 100 మంది యువ ప్రతినిధులు వేదికపై కూర్చునేలా అన్ని ఏర్పాట్లు చేసి, యువత నుంచి వాళ్ళ కష్టాలు విని , రాష్ట్ర అభివృద్ధికి , యువత అభివృద్ధి కోసం వాళ్ళ దగ్గర నుండి ఎన్నో సలహాలు కూడా తీసుకున్నారు. ఉక్కు నరాలు, ఇనుప కండరాలు కలిగిన యువ సమూహమే జనసేన పార్టీకున్న బలం... బలగం. వైసీపీ వంటి నేరపూరిత ఆలోచనలు ఉన్న పార్టీతో పోరాడగలుగుతున్నాను అంటే యువత అండగా ఉండడం వల్లే అని పవన్ కళ్యాణ్ గారు ఆనాడు జనసేన పార్టీలో ఉన్న యువతను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్,జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, నెల్లూరు నగర కార్యదర్శి హేమచంద్ర యాదవ్,వర్షన్, వెంకీ,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ లైన్ షిఫ్టింగ్ విషయంలో ఆరోపణలు అవాస్తవం

(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 12)

కందులాపురం పంచాయతీ పరిధిలో 33 కె.వి విద్యుత్ లైన్ షిఫ్టింగ్ విషయంలో స్థానికులు కొందరు అనవసరంగా ఆరోపణలు చేస్తున్నారని స్థానిక ప్రజలు చెబుతున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం ఇక్కడ ఫ్లాట్లు కొనుగోలు చేశామని తమ ఫ్లాట్లలో విద్యుత్ 33కేవీ లైన్ పోతున్న నేపథ్యంలో గత ప్రభుత్వం హయాంలోనే తాము అధికారులకు అర్జీలు పెట్టుకొని విద్యుత్ లైను మార్పించుకున్నట్లుగా తెలిపారు. అయితే ఎవరికి ఇబ్బంది లేకుండా అధికారులు విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తే కొందరు ఉద్దేశపూర్వకంగా పార్టీ ఫీలింగ్ తీసుకువచ్చి తమపై అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని ఇక్కడ ప్లాట్లు కొనుగోలు చేసిన వారిలో వైసిపి, టిడిపి పార్టీకి చెందిన వాళ్లు ఉన్నారని ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేదు అని కొందరు కావాల్సి విమర్శలు చేస్తున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు అధికారులు ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్ వల్ల ఎవరికి ఎటువంటి ఇబ్బందిలేదని ప్లాట్ల రాస్తా లో నాలుగు అడుగుల విద్యుత్ స్తంభం, ఆ ఫ్లాట్లకు ఈ విద్యుత్ తీగులకు మధ్యలో ఏడు అడుగుల దూరం లో విద్యుత్ లైను ఏర్పాటు చేస్తున్నామని వాళ్ళ ప్లాట్ల మీద నుండి వెళ్లట్లేదని వాళ్ల ఫ్లాట్లకు ఈ విద్యుత్తు లైనుకు దాదాపు ఏడు అడుగులు తేడా ఉందని నిబంధనలు ప్రకారంగానే అధికారులు విద్యుత్ లైను ఏర్పాటు చేసినట్లుగా ఆ ప్రాంతంలో ఫ్లాట్లు కొనుగోలు చేసిన కదం శ్రీనివాసులు (వైసిపి వార్డు నెంబర్), బాదరయ్య రిటైర్డ్ ఉద్యోగి, నల్లకాలువ శ్రీనివాసులు, చింతకుంట్ల నాగేశ్వరరావుతో పాటు ఆ ప్రాంతంలో ప్లాట్లు కొనుగోలు చేసిన స్థానిక ప్రజలు తెలిపారు.





# కిమ్స్ హాస్పిటల్‌లో అరుదైన వ్యాధికి అంతర్జాతీయ చికిత్స

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 12)



37 సంవత్సరాల భవన కార్మికుడు గత 3ఏళ్లుగా అన్నం, నీరు మింగటానికి తీవ్రమైన ఇబ్బంది పడుతూ ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ నందు జీర్ణకోశ, కాలేయ విభాగంలో నిష్ణాతులైన డాక్టర్ జగదీశ్వర్‌రెడ్డిని సంప్రదించారు. డాక్టర్ జగదీశ్వరెడ్డి, డాక్టర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి అన్న ప్రేగులో కండరం బిగుతుగా మారడం వలన ఈ సమస్య వచ్చింది అని నిర్ధారించారు. దీనికి కోత, కుట్టు లేకుండా ఎండో స్కోపి (పెర్ ఓరల్ ఎండోస్కోపిక్ మైటోమీ) ద్వారా బిగుతుగా ఉన్న కండరాన్ని సడలించారు. అతి తక్కువ ఖర్చులో అంతర్జాతీయ ప్రమాణాలతో, తక్కువ సమయంలో రోగి కి దీర్ఘ కాలికంగా ఉన్న వ్యాధి నయం చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఈడీ గిరి నాయుడు మాట్లాడుతూ ఈ వ్యాధి నిర్ధారణ పరీక్షలు ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో కిమ్స్ హాస్పిటల్స్, ఒంగోలులోనే అతి తక్కువ ధర లలో లభ్యం అవుతున్నాయి. వీటి తో పాటు జీర్ణకోశ, కాలేయ మరియు క్లోమగ్రంధిలో గల వ్యాధులకు ఉత్తమమైన చికిత్స అన్నీ వేళల్లో అందిస్తామని తెలియజేశారు. కిమ్స్ హాస్పిటల్ సీఓఓ కె అంకిరెడ్డి, మెడికల్ డైరెక్టర్ టి శ్రీహరిరెడ్డి ఈ చికిత్సను విజయవంతం చేసిన వైద్యబృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

# అనుమానంతో భార్యను హత్య చేసిన భర్త





(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 12)

పట్టణంలోని సాధునియా వీధిలో దారుణం చోటుచేసుకుంది. శనివారం రాత్రి సమయంలో అనుమానంతో భర్త అర్ధవీటి శివ రంగయ్య భార్య అంజలి(40)పై కర్రతో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడ్డ ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. తర్వాత నిందితుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. హత్య జరిగిన ప్రాంతాన్ని సీఐ మల్లికార్జున, ఎస్ఐ నరసింహారావు పరిశీలించి విచారించగా మృతురాలు అంజలి ఓ ప్రైవేటు కళాశాలలో ఆయా గా పని చేసేదని కొన్ని రోజుల నుంచి తన భార్య అంజలి పై అనుమానం పెంచుకొని గాఢ నిద్రలో ఉన్న తన భార్యపై కర్రతో దాడి చేసి హతమార్చాడని నిందితుడిపై కేసు నమోదుచేశామని పోలీసులు తెలిపారు.

# పశు పోషకులకు ప్రయోజనకరం గోకులం షెడ్లు

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 12)



పశు పోషకులకు ప్రయోజనకరం మినీ గోకులం షెడ్లు అని గుండం చర్ల గ్రామ సర్పంచి ఇండ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని గుండం చర్ల గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ అభివృద్ధిశాఖ నిధులతో రైతు అభివృద్ధికి మినీ గోకులం మంజూరు చేయబడింది. ఆదివారం స్థానిక అధికారులతో కలిసి మినీ గోకులంను ప్రారంభించిన రామకృష్ణారెడ్డి.సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అండగా టిడిపి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాడి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో గోకులం షెడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు, ఎర్రగొండపాలెం ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు సహకారంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు, రైతులకు ఎటువంటి కష్టం వచ్చినా వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు అండగా నిలబడి, రైతుల అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 12)

మానవతా పొదిలి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఎస్వి గార్డెన్‌లో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. మహిళలు ముగ్గుల పోటీలు వివిధ రకాల ఆటలతో అలరించారు. హరిదాసులు మన సాంప్రదాయ పద్ధతులను తెలియజేస్తూ అలరించారు. మానవతా జిల్లా కన్వీనర్ వనజాక్షి మార్కాపురం నుంచి వచ్చిన కోలాట బృందంతో కోలాట ప్రదర్శన నిర్వహించారు. మానవతా సభ్యులు మొహమ్మద్ రఫీ , బండి అశోక్ బృందం నిర్వహించిన పాట కచేరి.. నృత్య ప్రదర్శన శ్రోతలను, ఉర్రుతలూగించింది. అతిథులకు పాల్గొన్న వారికి సాంప్రదాయ వంటలను రుచి చూపించారు. విశ్రాంత ఉపాధ్యాయులు ఏ వీరారెడ్డి ముగ్గుల పోటీలను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పొదిలి సీఐ వి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మన సాంప్రదాయాలు కనుమరుగైపోతున్న నేటి తరంలో మానవతా సంస్థ సంక్రాంతి సంబరాలను నిర్వహించటం అభినందనీయమన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను కొత్త తరం వారికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పొదిలిలో మానవత సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. మహిళలు వివిధ రకాల ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు. విజేతలకు దాతల సహకారంతో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు శ్రీనివాసరావు, కల్లం వెంకట సుబ్బారెడ్డి, కె ఎల్లమందరెడ్డి, వెలిశెట్టి వెంకటేశ్వర్లు, సామంతపూడి నాగేశ్వరరావు, తానికొండ వెంకట్రావు, బండి అశోక్, సోమిశెట్టి చిరంజీవి, జి సి సుబ్బారావు, మేడ నరసింహారావు, వినోద్ రాజ్, సుమంత్, బీవీ రెడ్డి, మానవత డైరెక్టర్లు, కమిటీ సభ్యులు, మానవతా సభ్యులు పాల్గొన్నారు.










## పాడి రైతుల సంక్షేమం కోసం మినీ గోకులాలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 12)

పాడి రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం మార్కాపురం మండలం దరిమడుగు పంచాయతీ లో నూతనంగా నిర్మించిన మినీ గోకులమ్ (పశువుల షెడ్) ప్రారంభోత్సవానికి ఇచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా పాడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు ఖర్చు చేసి వారి సంక్షేమానికి కృషి చేయడం జరుగుతోంద న్నారు,పశుసంవర్ధక శాఖ అధికారులు, ఉపాధి హామీ అధికారులు సమన్వయంతో మండలానికి మంజూరైన మినీ గోకులాలను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మినీ గోకులాల వల్ల పాడి పశువులు, ఎండ, వాన, వడదెబ్బకు గురి కాకుండా ఆరోగ్యంగా ఉంటాయన్నారు. కావున అధికారులు పాడి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మంజూరైన మినీ గోకులాలను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామాంజనేయరెడ్డి, టిడిపి నాయకులు మాలపాటి వెంకటరెడ్డి, సర్పంచ్, అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎల్ ప్రసాద్



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జనవరి 12)

పుల్లలచెరువు మండలం ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగంగుంట్ల ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఈ పండుగలను కుటుంబాల సమేతంగా సంతోషంతో ఆనందంతో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నానని, మరొక్క మారు మీకు, మీ కుటుంబ సభ్యులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## యువతను ప్రోత్సహించడానికి టోర్నమెంట్‌లు







(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జనవరి 12)

నియోజకవర్గంలో ఉన్న యువతను ప్రోత్సహించడానికి క్రికెట్ టోర్నమెంట్లు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర అధికార ప్రతినిధి యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం స్థానిక ఏపీ గురుకుల పాఠశాలలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా టిపిఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్లు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలతో సంబంధం లేకుండా టోర్నమెంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు టోర్నమెంట్లో పాల్గొనవచ్చని ఆయన అన్నారు. తాము ఊహించిన దానికంటే 40 పైచిలుకు టీంలు నమోదు చేసుకొని ఉన్నారని తప్పనిసరిగా వేడుకలను నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. వీలైతే గురుకుల పాఠశాలతో పాటు అనువైన మరోచోట రెండవ కెనడా ప్రాంగణంలో ఏర్పాటు చేసి మరి పోటీలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో గోకులం ప్రారంభించిన కూటమి నాయకులు



(షణ్ముఖ వెలుగు, దొరవారి సత్రం, జనవరి 12)

తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ నందు భారతీయ జనతా పార్టీ దొరవారిసత్రం మండల అధ్యక్షుడు చింతకాని వెంకటరమణయ్య ఇంటి వద్ద గోకులం (క్యాటిల్ షెడ్స్) ఆదివారం కూటమి నాయకులు భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదినారాయణ రెడ్డి, దొరవారి సత్రం మండల తెలుగుదేశం అధ్యక్షుడు వేమసాని శ్రీనివాసులు నాయుడు, దొరవారి సత్రం మండలం జనసేన అధ్యక్షుడు గుర్రం చిరంజీవిలు ప్రారంభించారు. అనంతరం తెలుగుదేశం మండల అధ్యక్షుడు వేమసాని శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 7 నెలలోనే రాష్ట్రం మొత్తం మీద 12,500 పైగా 90% రాయతీతో గోకులాలను పూర్తి చేశామని, దొరవారిసత్రం మండలంలోని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి మినీ గోకులం షెడ్లు నిర్మాణం చేసుకోవడానికి కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందని అందులో భాగంగా కొత్తపల్లి గ్రామంలో దొరవారిసత్రం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు చింతకాని వెంకటరమణయ్య నిర్మించిన గోకులం షెడ్డును ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. అనంతరం భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రభుత్వం ఏది కోరిన కేంద్రంలో నాయకత్వం వహిస్తున్న నరేంద్ర మోడీ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నాడని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కూటమి నాయకత్వంలో ముందుకు తీసుకెళ్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో దొరవారిసత్రం మండల అధికారులు ఎన్ఆర్జిఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసులు, తెలుగుదేశం నాయకులు చింతకాని కిషోర్ నాయుడు, రవీంద్ర నాయుడు, వంకా రాధయ్య, బిజెపి నాయకులు ఓరింగం ఈశ్వరయ్య, వేలూరు చంద్రశేఖర్, వంకా పెద్దచెంచయ్య, బాలాజి, సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అనేపూడి గ్రామానికి చెందిన వంక పెద్దచెంచయ్య మాట్లాడుతూ పశు జాతులు పెంపకానికి మినీ గోకుల షెడ్లు నిర్మాణం కోసం కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ఎంతో సహకారం అందిస్తుందని, మా నాయకుడు దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర అభివృద్ధి కోసం పూర్తి సహకారం అందిస్తున్నారని గత వారంలో విశాఖపట్నంలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరిక మేరకు సుమారు రెండు లక్షల పైనే నిధులు రాష్ట్రానికి కేటాయించి ఆంధ్రప్రదేశ్ పై తన ప్రేమను తెలియపరచారని ఆయన అన్నారు. అలాగే నియోజకవర్గంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం కలిసి పని చేస్తామని ఆయన తెలియజేశారు.

## సంప్రదాయ ఆటలకు ప్రాధాన్యం ఇవ్వండి

**పేకాట, కోడి పందాలు ఆడినా, బహిరంగంగా మద్యం తాగిన వారిపై చర్యలు**

**కంభం ఎస్ఐ బి నరసింహారావు**

(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 12)




ఎస్ఐ బి నరసింహారావు కంభం మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ కంభం మండల పరిధిలో కోడి పందాలు, పేకాట, వంటి జూదాలు నిర్వహించడం పూర్తి నిషేధమని ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎవరైనా ఈ కార్యకలాపాలకు పాల్పడిన ప్రోత్సహించిన లేదా సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ సంప్రదాయాలకు ప్రతీకఅని, మండల ప్రజలందరూ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ సంప్రదాయ ఆటలు కబడి, కోకో, బ్యాట్మెంటన్, తొక్కుడు బిళ్ళ, కుర్చీలాట, క్రికెట్, మరికొన్ని సంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యమిస్తూ సంక్రాంతి మూడు రోజులు ప్రతి కుటుంబం ఆనందంతో గడపాలని సూచించారు. కంభం మండల పరిధిలో కోడి పందాలు ఆడుటకు ఎవరైనా స్థలాలు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకొనబడతాయి అని సూచించారు. కంభం పట్టణంలో పేకాట ఆడటానికి, మద్యం సేవించడానికి లాడ్జిలలో రూములు కేటాయించిన లాడ్జి యాజమాన్యాలపై కేసులు నమోదు చేయబడతాయని సూచించారు. యువత ముఖ్యంగా అసాంఘిక కార్యక్రమాల వైపు వెళ్లిన వారి జీవితాలు నాశనమైపోతాయని చదువుకునే విద్యార్థుల పై కేసులో ఉన్న ఎడల భవిష్యత్తులో చాలా ప్రమాదకరమని సూచించారు. కంభం మండల పరిధిలో పూర్తిస్థాయి పోలీస్ నిఘ ఉంటుందని ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా తక్షణమే 100 ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో పోలీస్ వారి వాట్సాప్ నెంబర్ 9121102184 కు తక్షణమే సమాచారాన్ని పంపించవచ్చని సూచించారు. సంక్రాంతి పర్వదిన సందర్భంగా నిరంతరం పోలీస్ వారు అండగా ఉంటారని సూచించారు.

## ఏకొల్లులో మినీ గోకులం ప్రారంభించిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

(షణ్ముఖ వెలుగు, దొరవారి సత్రం, జనవరి 12)



తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండల పరిధిలోని ఏకొల్లు గ్రామ పంచాయతీలో బందిలి కస్తూరమ్మ, యాగాని మునిశేఖర్ బాబు మినీ గోకులం షెడ్యూల్ కోసం దరఖాస్తు చేసుకోగా వాటిని అనుమతిస్తూ ఆదేశాలు రావడంతో మినీ గోకులం షెడ్డును ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మినీ గోకులం షెడ్డును ప్రారంభించడానికి ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పరుగులు పెడుతోందనీ, ప్రభుత్వం గ్రామాల్లో కొత్తగా నిర్మించిన మినీ గోకులం షెడ్డులు ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం మండల అధ్యక్షుడు వేమసాని శ్రీనివాసుల నాయుడు మండలంలో మొదటి విడతలో మంజూరైన మినీ గోకులం షెడ్యూలను తొందర్లోనే అన్ని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అలాగే ప్రతి పాడి రైతుకు రూ. 2.30 లక్షలు వెచ్చించి పశువులు సురక్షితంగా సేద తీరడానికి మినీ గోకులం షెడ్డులను నిర్మిస్తుందన్నారు. ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టే మినీ గోకులం పనులనీ ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోవర్ధన్, ఏపీడి వరప్రసాద్, జేఈ శ్రీనివాసులు, ఏపీఓ భాస్కరయ్య మండల ప్రధాన కార్యదర్శి మనోహర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బందుల ఉదయ్ మాజీ సర్పంచ్ యాగాని కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ ఇట్టిగుంట రత్నయ్య, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి దేగా ప్రసాద్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజనులకు నిత్యవసరాలు, దుప్పట్లు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 12)

తెల తెల్లవారకముందే చలి మంచు తెరలు తీసి సేవా సాకారానికి శ్రీకారం చుట్టారు స్పందించే హృదయాలు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు. దట్టమైన మంచు మబ్బును చీల్చుకుంటూ కొండలు, గుట్టలు దాటుకుంటూ, ఓ చెంచుగూడేనికి వెళ్లి, మేమున్నాం అంటూ స్పందించే హృదయాలు చారిటబుల్ ట్రస్ట్ వారు భరోసానిచ్చిన వైనం అందరికీ ఆదర్శమై పలువురికి స్ఫూర్తిగా నిలిచింది. దోర్నాల మండలంలోని చిన్నదోర్నాల గ్రామం నుంచి ఐదు కిలోమీటర్ల దూరంలోని కొండలు, గుట్టల మధ్య నల్లమల అడవుల సమీపంలో ఉన్న బైరేని స్వామి గూడెంలో నివసించే 45 కుటుంబాలకు ఆదివారం స్పందించే హృదయాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు నిత్యవసర సరుకుల పంపిణీ చేశారు. పొట్టకూటి కోసం పొద్దు పొద్దునే మిరప కోతలకు వెళ్తున్నారనే సమాచారం అందుకున్న ట్రస్ట్ సభ్యులు తెల్లవారుజామునే గూడెం బాట పట్టి,గిరిజనులకు నిత్యవసర వస్తువులు, దుప్పట్లు పంపిణీ చేశారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని, ముఖ పుస్తక మిత్రులు, మున్నూరు శ్రీనివాస్, కాసుల పాండు, తదితర మిత్రుల సహకారంతో విరాళాల ద్వారా సేకరించిన రూ. 25 వేల విలువ గల 12 రకాల నిత్యవసర సరుకులను, దుప్పట్లను పంపిణీ చేసినట్లు, ట్రస్ట్ చైర్మన్, డాక్టర్ పులి శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా, గిరిజనుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్న ఉపాధ్యాయుడు, మంతన్నను, దుశ్శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో, బిజెపి మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షురాలు, షేక్ షబానా, హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, మహిళా సెల్ జిల్లా చైర్మన్, ఎస్ గీత భవాని, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలల్లో గోకులం షెడ్లు ప్రారంభించిన ఎంపీడీఓ

(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జనవరి 12)



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా నూతనంగా నిర్మించుకున్న గోకులం షెడ్లను ఆదివారం ఎంపీడీఓ, ఏపిఓ, వెటర్నరీ డాక్టర్, మాజీ సొసైటీ అధ్యక్షులు యర్రమోతు శ్రీనివాసులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కెల్లంపల్లి పంచాయతీ లోని పిన్నికి వారి పల్లి గ్రామానికి చెందిన నెలకుర్తి వీరనారాయణ షెడ్డును ముందుగా ప్రారంభించారు. అలాగే వల్లాయపాలెం గ్రామానికి చెందిన మద్దూరి రాణమ్మ, రాజుపాలెం గ్రామానికి చెందిన ఎర్రమౌతు వెంకటేష్, గార్లపేట గ్రామానికి చెందిన దేవరపు జమున షెడ్‌లను ప్రారంభించారు. పాడి పరిశ్రమను ప్రోత్సహించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, దానిలో భాగంగానే గోకులం షెడ్లుకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీవో యన్ జగదీష్ తెలియజేశారు. ఒక్కొక్క షెడ్డుకు రూ. 2,30,000లు ప్రభుత్వం కేటాయిస్తుందని ఈ అవకాశాన్ని అర్హులైన రైతులందరూ ఉపయోగించుకోవాలని ఎంపీడీఓ తెలిపారు. వల్లయపాలెం గ్రామంలో నిర్వహించిన సభలో ఎర్రమౌతు శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధి హామీ నిధులతో గోకులం షెడ్లు నిర్మించుకోవడం రైతులకు ఒక మంచి అవకాశం అని దీనిని ఉపయోగించుకొని పశుసంపదను పెంచుకొని ఆర్థికంగా ఎదగడానికి ఈ షేడ్స్ దోహదపడతాయని వారు తెలిపారు. ఈ పల్లె పండుగ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ స్థాయి నాయకులు, రైతులు, నాలుగు గ్రామాలకు సంబంధించిన గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







# 108 ఉద్యోగుల సేవలు మరువలేనివి

### - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

### జీతం పెంపుదల చేసిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన 108 సిబ్బంది

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 12)**

కందుకూరు పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ ప్రాంతంలో ఆదివారం 108 ఉద్యోగుల జీతం పెంపుదలపై సిబ్బంది అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కందుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా 108 సిబ్బంది ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 108 సిబ్బంది సేవలు మరువలేనివి, ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినవారికి ప్రథమ చికిత్స అందించి వారిని ప్రాణాలను కాపాడటం, సకాలంలో ఆసుపత్రిలో చేర్పించటమే కర్తవ్యంగా పనిచేస్తారని ఎమ్మెల్యే తెలిపారు. 108 సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహించి ప్రజలకు మంచి చేసేలా పని చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రజల ఆరోగ్య రక్షణ కొరకు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా మరో 190 108 వాహనాలు కొనుగోలు చేయాలని నిర్ణయం కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలియజేశారు. గత వైసిపి ప్రభుత్వంలో 108 సిబ్బంది తమ కష్టాన్ని గుర్తించి వేతనాలు పెంచాలని పలుమార్లు ఆందోళన చేసిన పట్టించుకోలేదని, కానీ కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచార హామీలో ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 108 సిబ్బందికి రూ.4,000 జీతాన్ని పెంచిందని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ సందర్భంగా 108 ఉద్యోగులు మాట్లాడుతూ మా కష్టాన్ని గుర్తించిన మాకు రూ.4,000 జీతాన్ని పెంచిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి సిబ్బంది ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ ఆర్థిక భరోసాతో మరింత ఉత్సాహంగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చేస్తామని సిబ్బంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ ఇంద్రాణి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, హాస్పిటల్ కమిటీ మెంబర్ గద్దం మాలకొండయ్య, భూషయ్య, శిగా తిరుపాలు, చిలకపాటి మధు, షేక్ రఫీ, చీదేళ్ల వేణుగోపాల్, ఇతర నాయకులు పాల్గొన్నారు..







## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జనవరి 12)**

యర్రగొండపాలెం ఆర్యవైశ్య ప్రముఖులు విద్యాకమిటి మాజీ చైర్మన్ గోళ్ళ వీర వెంకట సుబ్బారావు రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎర్రగొండపాలెం మండల విద్యాశాఖాధికారి పి.ఆంజనేయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రజలు సుఖ సంతోషాలు ,ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. సుబ్బారావు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, సమాజాహితం కోసం మరిన్ని మంచి పనులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ వీర వెంకట సుబ్బారావు ఉపాద్యాయులు మస్తాన్‌రావు, లక్ష్మి నారాయణ, శంకర్‌రెడ్డి, ఎస్.యమ్.సుభాని, ప్రసాద్, కృష్ణారావు, బ్రహ్మయ్య, యం.జె ప్రసాద్, నాగేశ్వరరావు, సురేష్, మురళి, సలీం, సుబ్బయ్య పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ నేపథ్యంలో మండలంలో కోడి పందాలు, పేకాట, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

### ఎస్ఐ రమేష్ బాబు




**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జనవరి 12)**

మండలంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామాల్లో కోడి పందాలు, పేకాట, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని మర్రిపూడి ఎస్ఐ రమేష్ బాబు హెచ్చరించారు. కోడిపందాలు జూదాలు ఆడిన ఎవరైనా ప్రోత్సహించిన మరియు సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ అన్నారు, సంక్రాంతి పండుగ నేపథ్యంలో సాంప్రదాయ క్రీడలు అయినా కబాడీ, కోకో, క్రికెట్ మొదలగు క్రీడలు నిర్వహించుకోవాలని, సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాలతో జరుపుకోవాలని రమేష్ బాబు కోరారు.

## మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు పాల్గొన్న టిడిపి నాయకులు బండ్ల నారాయణ





**(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 12)**

సీఎస్‌పురం మండలం కోయిలంపాడు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో పామూరు పట్టణ టిడిపి నాయకులు బండ్ల నారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ శ్రీ గిరిరాజు నరసింహ బాబు అర్చకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఉలిచి అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో సంక్రాత్రి సంబరాలు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 12)**

కరవాది మండలం ఉలిచి గ్రామంలో ఉలిచి అభ్యుదయ సేవాసమితి ఆధ్వర్యంలో 13 ,14, 15 తేదీల్లో సంక్రాంతి సంబరాలు జరుగుతాయని సేవా సమితి సభ్యులు తెలియజేశారు. ఉలిచి గ్రామంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, దామచర్ల నాగసత్యలత, ప్రముఖ సిని దర్శకులు మలినేని గోపీచంద్, సివిల్ సర్వీసెస్ అధికారులను దేశానికి అందించిన చదువుల తల్లి శ్రీమతి బాలలత పాల్గొంటారని అభ్యుదయ సేవా సమితి అధ్యక్షుడు గార్లపాటి రామారావు తెలియజేశారు. చుంచు నాగేశ్వరావు మాట్లాడుతూ అభ్యుదయ సేవా సమితి ప్రభుత్వ ఉద్యోగులందరం కలిసి పనిచేస్తున్నామని, సంక్రాత్రి సందర్భంగా మూడు రోజులపాటు ఆటలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలియజేశారు. వాటితో పాటుగా పక్కింటి మొగుడు నాటకం, పడమట గాలి నాటకం ప్రదర్శన ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఏఎన్నార్. టాక్టర్స్ రివర్స్ పోటీలు, ట్రగ్ ఆఫ్ వార్, షాట్ పుట్, మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్ పోటీలు, జరుగుతాయని, తెలియజేశారు. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కళాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి రామారావు, బోయిడి ఆంజనేయులు, చుంచు నాగేశ్వరరావు, చప్పిడి రవీంద్రబాబు, బొద్దులూరి రామారావు,బొద్దులూరి హనుమంతరావు, చేజర్ల వెంకట్రావు,చుంచు రామకృష్ణ, ఇనగాల చక్రపాణి, ఉప్పలపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ ధన్యవాదాలు వీరేపల్లి మాజీ సర్పంచ్ నన్నం పోతురాజు



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 12)**

కందుకూరు నియోజకవర్గం, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షుడిగా తిరిగి నియమిస్తూ ఆదేశించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్‌రెడ్డి, ఈ నియమకానికి చొరవ చూపిన మాజీ ఎమ్మెల్యే, కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్‌కి నియోజకవర్గంలోని వైసీపీ పెద్దలకు, ఉలవపాడు మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న వైఎస్ఆర్ పార్టీ నాయకులకు, గ్రామ నాయకులకు, వైఎస్ఆర్ కుటుంబ సభ్యులందరికీ కూడా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని ఉలవపాడు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వీరేపల్లి మాజీ సర్పంచ్ నన్నం పోతురాజు తెలిపారు.

## మహిళామణులకు ముగ్గుల పోటీలు




**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్ జనవరి 12)**

యర్రగొండపాలెం మండల టీడీపీ సంక్రాంతి సంబరాల్లో భాగంగా మహిళామణులకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. ఆదివారం సాయంత్రం 3 గంటలకు యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సారథ్యంతో యర్రగొండపాలెం పట్టణంలోని స్థానిక స్టేట్ బ్యాంకు సెంటరు నందు ముగ్గుల పోటీలు నిర్వహించబడుతుందన్నారు. మొదటి బహుమతి రూ.10,000 విలువగల టీవీ, ద్వితీయ బహుమతి రూ.5,000లు విలువగల ఎయిర్ కూలర్, తృతీయ బహుమతి రూ.3,000లు విలువ గల మిక్సీ, 10 మందికి కన్సోలేషన్ బహుమతులు, పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతి ఇవ్వబడుతుందన్నారు.

## జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా వివేకానందుడి జయంతి




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 12)**

స్థానిక డాక్టర్. శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్-ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో గల స్వామి వివేకానంద విగ్రహానికి ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రాజబాబు,డీన్ డాక్టర్ ఎం.మస్తానయ్య పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. కళాశాల సాంతిక సలహాదారు ,మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తమ సందేశంలో "లేవండి.. మేల్కొండి.. గమ్యం చేరే వరకు విశ్రమించకండి" అన్న స్వామి వివేకానంద ప్రేరణాత్మక పిలుపు నేటికీ యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు. నేడు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నివాళులర్పిస్తూ యువతీ, యువకులందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, డాక్టర్ పీపీ సాధు నాయక్, వైవీ ఆది సత్యనారాయణ, డేనియల్,విజయ బాబు, ఎన్ఎస్ఎస్ పీవో సురేష్ కుమార్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యపకేతర సిబ్బందితోపాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన దివ్వెల మురళి



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 12)**

పొదిలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా దివ్వెల మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ఎన్నికలు ఎన్నికల అధికారి మువ్వల శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ ఎన్నికలు ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు గునుపూడి చెంచు సుబ్బారావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు గునుపూడి భాస్కర్, అధికార ప్రతినిధి ఒగ్గు వెంకట్రామయ్య సమక్షంలో నిర్వహించారు. మండల కార్యదర్శిగా సామి సూర్యనారాయణ ఎన్నికయ్యారు. సంఘ పెద్దల చేతుల మీదుగా నియామక పత్రాన్ని దివ్వెల మురళి, సామి సూర్యనారాయణలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు మేడా అనంత శ్రీనివాస్, సెక్రటరీ సామి రాజ, ట్రెజరర్ కారంశెట్టి కిషోర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం సెక్రటరీ వేమా కృష్ణమూర్తి, ఆర్యవైశ్య నాయకులు మేడా నరసింహారావు, పందిటి మురళీ, సోమిశెట్టి చిరంజీవి, భూమా సుమంత్, చవల మాల్యాద్రి, దివ్వెల కోటేశ్వరరావు, శ్రీను, సామి శ్రీను, నేరెళ్ళ శ్రీను, చెంచునారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కాపు సంఘం సమావేశం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 12)**

జిల్లా కాపు సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం ఉదయం 10 గంటలకు రాంనగర్ 1వ లైన్, ఒంగోలు నందు కాపు సంఘం సమావేశం జిల్లా కార్యాలయం నందు జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివారం వరకు జరిగిన కార్యక్రమాలు గురించి వివరాలు, జమా ఖర్చులు సంఘం సభ్యులకు సమావేశంలో తెలిపారు. కాపు సంఘం అభివృద్ధి, సేవా కార్యక్రమాలు గురించి చర్చించారు. అనంతరం కాపు ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు నారపుశెట్టి రామ్మోహన్‌రావు, ప్రముఖ న్యాయవాది అయినాబత్తిన గోపికృష్ణ,ఆడిటర్ దరిమడుగు నాగరాజు పర్యవేక్షణలో కాపు సంఘం సభ్యుల సమక్షంలో అడహక్ కమిటీ ఏర్పాటు చేశారు. అధ్యక్షుడు కొక్కిరాల సంజీవకుమార్, వైస్ ప్రెసిడెంట్ కమ్మెల ఆంజనేయులు, నరహరి సాంబయ్య, చింతలపల్లి నారాయణ,బూదే రామ్ రాజ్ కుమార్, జనరల్ సెక్రెటరీ తంజావూరు శ్రీనివాస మూర్తి, ట్రెజరర్ నంద్యాల శ్రీనివాసరావు, ఆర్గనైజర్ సెక్రెటరీ పూల శ్రీను, చెన్నంశెట్టి శివ, లింగిశెట్టి సుబ్బారావు, మేకల నారాయణ,శెట్టి పాపారావు, అడుసుమల్లి వీరబ్రహ్మం, సభ్యులు, మొత్తం 27మందితో అడహక్ కమిటీ ఏర్పాటచేయటమైంది. కాపు సంఘం సభ్యులందరూ ఆమోదించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# గోపూజ గోడ పత్రిక ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 12)

తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 15 బుధవారం కనుమ పండుగ సందర్భంగా ఉదయం 10 గంటల నుండి స్థానిక మామిడిపాలెం శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో గోపూజ కార్యక్రమం జరుగుతుంది. ఈ కనుమపండుగనే పశువుల పండుగగా పల్లె పల్లెల్లోను జరుపుకునే సంప్రదాయం వుంది. ఈ సంప్రదాయం కొనసాగింపుగానే గోపూజ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గోపూజ కార్యక్రమం గోడపత్రికని ఆలయ కమిటి ఆదివారం ఆవిష్కరించారు. భక్తులు అందరు ఈ గోపూజలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కమిటీ వారు ఆహ్వానిస్తున్నారు. ఈ కార్యక్రమం లో ఆలయం కమిటీ బట్టు వెంకట్రావు, బత్తుల వెంకట సురేష్, చిట్టిబోయిన వెంకట్రావు, బొజ్జా మల్లిఖార్జునరావు, యామవరపు సాయికృష్ణ, పెళ్లూరి జ్వాలా నరసింహారావు, పొదిలి బ్రహ్మయ్య, శ్రీలక్ష్మి, నాలి కోటేశ్వరరావు, మద్దులూరి అనీల్, కొల్లిబోయిన బాలరాజు, ఎస్ఎస్ఎఫ్ ఎం వెంకటేశ్వర్లు, టీటీడీ ప్రోగ్రాం అసిస్టెంట్ రావినూతల రామకృష్ణ పాల్గొన్నారు.

# కోడిపందాలు, పేకాట జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

సిఐ ఎం భీమా నాయక్



(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 12)

పామూరు సర్కిల్ పరిధిలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని గ్రామాలు ఇతర ప్రాంతాల్లో కోడి పందాలు పేకాట వంటి జూదాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని ఎవరైనా ఈ కార్యకలాపాలకు పాల్పడినా ప్రోత్సహించినా లేదా సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ ఎం భీమా నాయక్ ఆదివారం స్పష్టం చేశారు. సంక్రాంతి పండగ సాంప్రదా యాలకు ప్రతీక. దాన్ని కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో, సాంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ జరుపుకోవాలి. కానీ కోడి పందేలు, జూదాలు వంటి కార్యక్రమాలు మన సంస్కృతి, సమాజాన్ని దెబ్బతీయడం మాత్రమే కాదు, ఎన్నో కుటుంబాల జీవితాలను నాశనం చేస్తాయి. మన యువత ఈ అసాంఘిక చర్యలకు దూరంగా ఉండాలి అని సిఐ పేర్కొన్నారు. జూదాలు యువతను ఒడిదుడుకులకు గురిచేస్తాయి. కొందరు యువకులు జూదాలకు బానిసలై కోర్టు కేసుల్లో ఇరుక్కొని తమ భవిష్యత్తును దెబ్బతింటున్నారు. ఉద్యోగాల కోసం, పాస్‌పోర్టు కోసం దరఖాస్తు చేసే సమయంలో కేసులు అడ్డంకిగా మారతాయని తెలిపారు.

# ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 12)

స్థానిక వినాయక నగర్‌లో ఆదివారం వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బాలకృష్ణ మాట్లాడుతూ స్వామి వివేకానంద హిందూ యోగి. ఇతని పూర్వ నామం నరేంద్ర నాథ్ దత్తా. రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు అని తెలిపారు. వేదాంత, యోగ తత్త్వ శాస్త్రాలలో సమాజం పై అత్యంత ప్రభావం కలిగించిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు. హిందూ తత్వ చరిత్ర, భారతదేశ చరిత్రలలోనే ఒక ప్రముఖ వ్యక్తి, రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడు అని ఆయన అన్నారు. అనంతరం 150 మంది పేదవారికి దుప్పట్లో పంపిణీ చేశారు. కార్యక్రమంలో చలపతి, గద్దం సురేష్ వినాయక నగర్ యూత్ ఫోర్స్ పాల్గొన్నారు.

# తెలుగువారి సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అందరికీ సకల శుభాలు కలగాలి

## రాష్ట్ర ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 12)

తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను రాష్ట్ర ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి సకల శుభాలు అందించాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆకాంక్షించారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పర్వదినాలను పురస్కరించుకుని మంత్రి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి అన్నదాతలు పాడి పంటలు,బోగ భాగ్యాలు,సిరి సంపదలతో తుల తూగాలని, అందరి కుటుంబాలలో ఆనందం వెల్లి విరియాలని రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్న మంత్రి, ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలందరిపై, రాష్ట్రాన్ని సుపరిపాలన వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై, రాష్ట్ర ప్రభుత్వంపై ఆ భగవంతుని ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు.

# నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కుందూరు ఉమా

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జనవరి 12)

భోగి సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నియోజకవర్గం, యర్రగొండపాలెం పట్టణ ప్రజలకు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు కుందూరు ఉమామహేశ్వరరెడ్డి భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది పంటలు బాగా పండి రైతులు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాక్షించారు. అంతేకాకుండా అధికార యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అందించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ప్రజా ప్రతినిధులు అధికార యంత్రాంగం సహాయ సహకారాలతో నియోజకవర్గంలోని ఆయా గ్రామాలు అభివృద్ధి పథంలో నడవాలని ఆయన కోరారు. ఈ భోగి సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు.



# యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు




## నియోజవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జనవరి 12)

భోగి, సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలకు టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదివారం భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది పంటలు బాగా పండి రైతులు ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండాలని ఆకాక్షించారు. అధికార యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అందించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రజా ప్రతినిధులు అధికార యంత్రాంగం సహాయ సహకారాలతో జిల్లా అభివృద్ధి పథంలో నడవాలని, ఈ భోగి సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ముఖాభివృధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు.

# భోగి, సంక్రాంతి, కనుమ పండగ శుభాకాంక్షలు

పి.యస్.ఆర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 12)

మన దేశంలో దక్షిణాయనంలో పంటలకు ప్రజలు చేసిన శ్రమ పూర్తయి వారు సుఖ సంతోషాలతో గడిపే ఉత్తరాయణ కాలంలో సూర్య భగవానుడు మకర రాశిలోకి ప్రవేసించే సుభ ముహూర్తమే సంక్రాంతి పండుగ రోజు. మన తెలుగు వారి సంస్కృతీ, సాంప్రదాయాలకు, శాంతిమార్గానికి అద్దం పట్టే పండుగలన్నిటిలో పెద్ద పండుగ సంక్రాంతి పండుగ.జిల్లా ప్రజలు, మద్దిపాడు మండలం,పెదకొత్తపల్లి లో నీ ప్రజలు భోగి మంటలతో, ముగ్గులతో, ఆటపాటలతో సంక్రాంతి పండుగను మూడు రోజులు ఎంతో ఆనందంగా జరుపుకోవాలని కోరుచూ మీకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలుపుతున్నామని మద్దిపాడు మండల మాజీ తెలుగు యువత అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు తెలిపారు.



# నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

ఎమ్మెల్యే ఇంటూరి

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 12)

కందుకూరు నియోజకవర్గ ప్రజలకు భోగి ,సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు . ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, భోగ భాగ్యాలతో, పాడిపంటలతో, సిరి సంపదలతో తులతూగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. సంక్రాంతి పండగ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాల నడుమ జరుపుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

# భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

ఎంపీ మాగుంట



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 12)

వ్యవసాయాధారితమైన మన దేశంలో దక్షిణాయనంలో పంటలకు ప్రజలు చేసిన శ్రమ పూర్తయి వారు సుఖ సంతోషాలతో గడిపే ఉత్తరాయణ కాలంలో సూర్య భగవానుడు మకర రాశిలోకి ప్రవేసించే సుభ ముహూర్తమే సంక్రాంతి పండుగ రోజు. మన తెలుగు వారి సంస్కృతీ, సాంప్రదాయాలకు ,శాంతిమార్గానికి అద్దం పట్టే పండుగలన్నిటిలో పెద్ద పండుగ సంక్రాంతి పండుగ. జిల్లా ప్రజలు భోగి మంటలతో, ముగ్గులతో, ఆటపాటలతో సంక్రాంతి పండుగను మూడు రోజులు ఎంతో ఆనందంగా జరుపుకోవాలని కోరుచూ మీకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

# సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో నూతన కాంతులు, సంతోషాలను నింపాలి

## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 12)

జిల్లా పోలీస్ సిబ్బందికి, ప్రజలకు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదివారం ఓ ప్రకటనలో సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగి భోగభాగ్యాలను, సంక్రాంతి సుఖసంతోషాలను, కనుమ కమ్మని కనువిందులను అందించాలని, సంక్రాంతి పండుగను సుహృధ్భావ వాతావరణంలో తెలుగు సంస్కృతి సాంప్రదాయాల మేల వింపుతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల నడుమ జరుపుకోవాలన్నారు. ఈ సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో నూతన క్రాంతులను, సంతోషాలను నింపాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

# భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు





(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 12)

డాకు మహారాజ్ సినిమా విడుదల సందర్భంగా స్థానిక శేష మహాల్ కేక్ కటింగ్ చేసి వ్యవసాయాధారితమైన మన దేశంలో దక్షిణాయనంలో పంటల కొరకు ప్రజలు చేసిన శ్రమ పూర్తయి వారు సుఖ, సంతోషాలతో గడిపే ఉత్తరాయణ కాలంలో సూర్య భగవానుడు మకర రాశిలోకి ప్రవేసించే సుభ ముహూర్తమే సంక్రాంతి పండుగ రోజు. మన తెలుగు వారి సంస్కృతీ ,సాంప్రదాయాలకు, శాంతిమార్గానికి అద్దం పట్టే పండుగలన్నిటిలో పెద్ద పండుగ సంక్రాంతి పండుగ. పట్టణ ప్రజలు భోగి మంటలతో, ముగ్గులతో, ఆటపాటలతో సంక్రాంతి పండుగను మూడు రోజులు ఎంతో ఆనందంగా జరుపుకోవాలని కోరుచూ మీకు భోగి, సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు అని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు.

# బలహీన వర్గాల స్వయం ఉపాధికి గోకులాలు గ్రామీణ ఔత్సాహిక యువకులు సద్వినియోగం చేసుకోవాలి

**- రాష్ట్ర మారిటైమ్ కార్పోరేషన్ చైర్మన్ - దామచర్ల సత్యనారాయణ (సత్య) పిలుపు**





(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జనవరి 12)
గ్రామరాజ్య సాధన, బడుగు వర్గాల అభివృద్ధి, స్వయం సాధికారిత, ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్న ఎన్డిఏ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సంక్రాంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన గోకులాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మారిటైమ్ కార్పోరేషన్ చైర్మన్ దామచర్ల సత్యనారాయణ (సత్య) పిలుపు ఇచ్చారు. ఆదివారం కొండపి నియోజకవర్గం సింగరాయకొండ మండలంలో ఆయన జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన గోకులాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతాలలో మహిళా సాధికారిత తోపాటు స్వయం ఉపాధికి ప్రోత్సాహం కల్పిస్తూ ప్రభుత్వం చేపట్టిన పథకాలను ఉపయోగించుకుని అభివృద్ధి చెందాలని ఆయన హితవు చెప్పారు. పాత సింగరాయకొండ గ్రామ పంచాయతీ పరిధిలో అయ్యప్ప నగర్, ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల సమీపం లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన గోకులం షెడ్లను దామచర్ల సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వెంట మండల అభివృద్ధి అధికారి తోపాటు వెలుగు, ఉపాధి హామీ పథకం అమలు సిబ్బంది, ఎన్ డి ఎ భాగస్వామి తెలుగుదేశం, జనసేన నాయకులు పాల్గొన్నారు.



## భోగి, సంక్రాంతి, కనుమ పండగ శుభాకాంక్షలు

**ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 12)
మన దేశంలో దక్షిణాయనంలో పంటలకు ప్రజలు చేసిన శ్రమ పూర్తయి వారు సుఖ సంతోషాలతో గడిపే ఉత్తరాయణ కాలంలో సూర్య భగవానుడు మకర రాశిలోకి ప్రవేసించే సుభ ముహూర్తమే సంక్రాంతి పండుగ రోజు. మన తెలుగు వారి సంస్కృతీ , సాంప్రదాయాలకు , శాంతిమార్గానికి అద్దం పట్టే పండుగలన్నిటిలో పెద్ద పండుగ సంక్రాంతి పండుగ. జిల్లా ప్రజలు భోగి మంటలతో, ముగ్గులతో, ఆటపాటలతో సంక్రాంతి పండుగను మూడు రోజులు ఎంతో ఆనందంగా జరుపుకోవాలని కోరుచూ మీకు భోగి ,సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

## నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి**

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 12)




సంక్రాంతి పండుగ వేళ ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. ఇంటిల్లిపాది అంగరంగ వైభవంగా మూడు రోజుల పాటు భోగి, సంక్రాంతి కనుమ పండుగలను జరుపుకోవడం మనందరి సాంప్రదాయమని అన్నారు. ప్రజలందరూ వారి కుటుంబసభ్యులతో నిండు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు.

## ఈ సంక్రాంతి ప్రతి కుటుంబంలో ఆనందం నింపాలి

**రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు**

**రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ**



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 12)
తెలుగువారి పెద్ద పండుగ, ప్రతి కుటుంబంలో సంతోషం నింపే నిండైన పండుగ సంక్రాంతి అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు మంత్రి నారాయణ తెలిపారు. తెలుగు వారి వారసత్వానికి, మనుషులంతా కలిసి ఉంటే కలిగే ఆనందాలకు, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని, ఈ పండుగ అందరి కుటుంబాలలో అష్ట ఐశ్వర్యాలు, సుఖ సంతోషాలు, సకల సౌభాగ్యాలు కలుగ జేసి ఆనందంగా జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలకు ఒక అద్భుతమైన రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దేందుకు, రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, రాష్ట్ర ప్రభుత్వానికి సంక్రాంతి లక్ష్మి కరుణ కటాక్షాలు పుష్కలంగా ఉండాలని మంత్రి నారాయణ ఆకాంక్షించారు.

## ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు

**తెలిపిన డాక్టర్ ఆకుపాటి**

(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 12)



భోగి సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పట్టణ వర్గ ప్రజలకు ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ భోగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది పంటలు బాగా పండి రైతులు ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండాలని ఆకాక్షించారు. అధికార యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అందించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రజా ప్రతినిధులు అధికార యంత్రాంగం సహాయ సహకారాలతో పట్టణ అభివృద్ధి పథంలో నడవాలని ఈ భోగి సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు పట్టణ ముఖాభివృధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు.

## సంక్రాంతి ప్రతి కుటుంబంలో ఆనందం నింపాలి

**ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు**

**కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ**



(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 12)
తెలుగువారి పెద్ద పండుగ, ప్రతి కుటుంబంలో సంతోషం నింపే నిండైన పండుగ సంక్రాంతి అని కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు అన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు యాదవ శ్రీనివాసులు తెలిపారు. తెలుగు వారి వారసత్వానికి, మనుషులంతా కలిసి ఉంటే కలిగే ఆనందాలకు, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని, ఈ పండుగ అందరి కుటుంబాలలో అష్ట ఐశ్వర్యాలు, సుఖ సంతోషాలు, సకల సౌభాగ్యాలు కలుగ జేసి ఆనందంగా జరుపుకోవాలని కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలకు ఒక అద్భుతమైన రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దేందుకు, రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రభుత్వానికి సంక్రాంతి లక్ష్మి కరుణ కటాక్షాలు పుష్కలంగా ఉండాలని యారవ శ్రీనివాసులు ఆకాంక్షించారు.

## భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 12)
భోగభాగ్యాలను ఇచ్చే భోగి భూమికి సంపద, శ్రేయస్సు, ఆనందాన్ని తెచ్చే పండగ భోగి పండుగ అని, రైతు వ్యవసాయ పరికరాలు నాగలిని పూజించే భోగి పండుగ అని కందుకూరు నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. భోగి సంప్రదాయం ప్రకారం తెలుగు ప్రజలు ఇళ్లలోగిళ్ళలను శుభ్రపరచుకొని మామిడి ఆకులు,బంతిపూలతో కొత్త వస్తువులతో అలంకరించుకుంటారు. పాత వస్తువులను భోగిమంటకు సమర్పించి కొత్త శకాన్ని ప్రారంభిస్తారు. భోగి వెలుగులు, భోగభాగ్యాలు ప్రతి ఇంటిలో నిండాలని బుర్రా మధుసూదన్ యాదవ్ ఈ ప్రకటనలో ఆకాంక్షించారు.



## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఉప సర్పంచ్ యాదాల

(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 12)
పట్టణ ప్రజలకు భోగి ,సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు పామూరు పట్టణ ఉపసర్పంచ్ యాదాల సాయికిరణ్. ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో, భోగ భాగ్యాలతో, పాడిపంటలతో, సిరి సంపదలతో తులతూగాలని ఉప సర్పంచ్ యాదాల సాయికిరణ్ ఆకాంక్షించారు. సంక్రాంతి పండగ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాల నడుమ జరుపుకోవాలని యాదాల సాయి కిరణ్ ఆకాంక్షించారు.

## మండల ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన టీడీపి మండల అధ్యక్షులు చేకూరి సుబ్బయ్య

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జనవరి 12)



భోగి , సంక్రాంతి పండుగను పురస్కరించుకుని యర్రగొండపాలెం ప్రజలకు టీడీపి మండల అధ్యక్షులు చేకూరి సుబ్బయ్య భోగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది పంటలు బాగా పండి రైతులు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాక్షించారు అధికార యంత్రాంగం సమర్ధవంతంగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అందించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రజా ప్రతినిధులు అధికార యంత్రాంగం సహాయ సహకారాలతో జిల్లా అభివృద్ధి పథంలో నడవాలని ఈ భోగి సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు యర్రగొండపాలెం ముఖాభివృధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**కలెక్టర్ ఆనంద్**

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 12)



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లా ప్రజలకు కలెక్టర్ ఒ ఆనంద్ ఆదివారం సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది జిల్లాలో పంటలు బాగా పండి రైతులు,ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాక్షించారు. జిల్లా అధికార యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అందించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం సహాయ సహకారాలతో జిల్లా అభివృద్ధి పథంలో నడవాలని, ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా సర్వతో ముఖాభివృధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాలకు ప్రత్యేకమైన పండగ సంక్రాంతి





**షేక్ హాజీ గౌస్, షేక్ షంషూర్**

(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 12)
సంస్కృతి, సంప్రదాయాలకు సంక్రాంతి పండుగ చాలా ప్రత్యేకమైనది అని షేక్ హాజీ గౌస్, షంషూర్ అన్నారు. సంక్రాంతి పండుగ అంటే భోగి మంటలు, హరిదాసులు, గంగిరెద్దులు, గాలిపటాలు, రంగురంగుల రంగవల్లులు గొబ్బెమ్మలు ఇలా అన్ని గుర్తుకు వస్తాయని అన్నారు. ఈ సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకర వాతావరణంలో జరుపుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.